# విద్యార్థి వెలుగు

Volume III-Issue VI

June 2020

# *Peer* PRESSURE

For better or worse




## తోటివారి ఒత్తిడి

అతిథి సంపాదకీయం

# ఒత్తిడి పై విజయం



నేను 12 సంవత్సరాల వయస్సులో మొట్టమొదట సిగరెట్టు త్రాగాను. నాకు త్రాగాలని లేదుగాని, నా స్నేహితులు అందరూ పొగ త్రాగు చున్నారు కాబట్టి నేను గ్రూపు బయట ఉండటానికి ఇష్టపడలేదు. ఒకసారి నేను ప్రారంభించిన తర్వాత ఆపలేక పోయాను. నేను సిగరెట్‌కు బానిసనయ్యాను. నేను ప్రారంభించకుండా ఉండాల్సింది. అది తప్పు అని నాకు తెలుసు. నాకు త్రాగాలని కూడా ఇష్టం లేదు – మైక్ అనే 16 సంవత్సరాల యౌవ్వనస్తుని ఒప్పుకోలు.

ఇలాంటి మైక్‌లు ఎంతోమంది వారి స్నేహితుల ఒత్తిడికి లోనై వారి జీవితాలను పాడు చేసుకుంటున్నారు. ఈ ఒత్తిడి యుక్త వయస్సులో ఎక్కువగా ఉన్నా అన్ని వయస్సుల వారికి ఇది ఉంటుంది.

బైబిల్‌లో ఈ సమకాలిక ఒత్తిడిని జయించిన వారు ఉన్నారు, ఈ ఒత్తిడికి లోనైనవారు కూడా ఉన్నారు. పిలాతు జనసమూహమును సంతోష పెట్టుటకు మనస్సు గలవాడై '... యేసును అప్పగించెను' (మార్కు 15:15). మరోపక్క షద్రకు, మేషాకు, ఆబేద్నెగోలు ఒత్తిడికి ఏ మాత్రము లొంగక ధైర్యంగా ఎదుర్కొన్నారు.

ఒత్తిడిని ఎదుర్కొనుటకు బైబిల్ ఇచ్చే సందేశాలు, బైబిల్‌ను నమ్మే వ్యక్తులంగా మనకు ఉండే ధైర్యం గురించి బైబిల్ ఈ విధంగా చెబుతుంది.

1. నీవు ప్రత్యేకమైన వ్యక్తివి. దేవుడు నిన్ను ప్రత్యేకంగా సృష్టించాడు. నీవు ఎవరితోనూ పోల్చుకోవాల్సిన అవసరం లేదు.
2. నీ విలువ మరియు భద్రత నీవు కలిసి ఉండే సమూహంలో రాదు. నీవు ఎవరికీ చెందావో ఆ క్రీస్తులో వస్తాది.
3. దేవుని ప్రజలకు వ్యతిరేకంగా లోక మర్యాద (రోమా 12:2) ఒకటి ఉన్నదని బైబిల్ హెచ్చరిస్తుంది. దానిని మనం అనుసరించకూడదు.
4. సమూహంలో ఉండి స్నేహితులను సంతోషపెట్టడం కంటే ఒంటరిగా నిలబడి దేవుని సంతోషపెట్టడం క్షేమం.
5. మన దృష్టి మొట్టమొదటిగా నిత్యత్వం పైన తదుపరి మన భవిష్యత్తు పైన ఉండాలి. ఒత్తిడి తెచ్చే తోటివారి సమూహము ఈ రెండిటికీ సహాయపడదు.
6. వాక్య నియమాలతో కూడిన ఒప్పుదలలు ఏర్పరచుకోవాలి. వాటికి వ్యతిరేకంగా చేయాల్సిన ఒత్తిడి వచ్చినప్పుడు సున్నితంగా, కచ్చితంగా కాదు అని చెప్పడం నేర్చుకోవాలి.
7. నీ ప్రవర్తన ద్వారా తోటి సమూహమును నీవు ప్రభావితం చెయ్యాలి కానీ నీ తోటి సమూహము నిన్ను ప్రభావితం చెయ్యనివ్వకూడదు (ఉదా: దానియేలు).
8. ఏ సమూహమైనా నీ ఒప్పుదలను మార్చే ఒత్తిడి చేస్తున్నట్లు గమనిస్తే అలాంటి సమూహం నుండి దూరంగా ఉండటం మంచిది.
9. సమూహం నిన్ను అంగీకరించడం లేదని బాధ కాని, వారు నిన్ను కలుపుకోవడం లేదని ఒంటరితనం గాని, వారితో ఐడెంటిఫై చేసుకోలేకపోతున్నారు అనే నిరాశ గాని చెందాల్సిన అవసరం లేదు. అందరిలో భిన్నంగా నీ ఒప్పుదలతో ఏకీభవించే గుంపుతో కలిసి ఉండడం మంచిది. మన భద్రత, ఆనందం మన ప్రభువు తోనే, ఆయన బిడ్డల తోనే.
10. ఈ పోరాటంలో మనం ఒంటరి వారం కాదు. మన ముందు గొప్ప సాక్షి సమూహం (హెబ్రీ 11వ అధ్యా) ఉన్నది.

వాక్య ధ్యానం, పరిశుద్ధాత్మ నడిపింపు, ఆదరణ, విశ్వాసుల సహవాసం తోటి వారి ఒత్తిడిని జయించుటకు సహాయపడును. ఇలాంటి ఒత్తిడి నుండి దేవుడు మనకు విడుదల కలుగజేయును గాక!

–సహో. పి. స్టాన్లీ జోన్స్,
మంచిర్యాల

June 2020
VIDYARTHI VELUGU
A publication of the UESI-TS Publication Trust

# విషయ సూచిక


| | |
|---|---|
| Peer-Group Pressure in the Work Place | 4 |
| యుక్త వయస్సులోని పిల్లల పెంపకం | 8 |
| What will people say! | 12 |
| తెలుగు క్రైస్తవ కవి సార్వభౌముడు | 15 |
| యెహోవాకు కోపము పుట్టించిన నాయకుడు | 21 |
| వర్క్ ఫ్రమ్ హోం వర్డ్ ఫ్రమ్ గాడ్ | 23 |
| సార్వత్రిక సంఘము | 25 |
| ఇదేం (అ)న్యాయం!! | 29 |



## EDITORIAL BOARD

Editor and Publisher:
Mr. Sudhir Kumar Gaddam, Hyderabad.
Litt. Dept. Secretary: Mr.Nani Babu, Hyderabad.
**Members:**
Dr. Mercy Sujatha, Hyderabad.
Mrs. Ruth Vinay, Rangareddy.
Mr. Michael Fernandez, Hyderabad.
Mr. Simon, Hyderabad.
Mr. Enoch.Y., Khammam.


## UESI-TS Account Details

Account Name: UESI-TS
Bank: State Bank of India
Branch: Barkatpura A/c. No.:**35233350086**
IFSC code: SBIN0007641
Kindly inform the office after depositing amount to Ph. 7386598974/ 8074042465.

## VV & LITERATURE Account Details

Name - UESI PUBLICATION TRUST
Bank - Canara Bank
A/C No - **0624101037187**
Branch - East Maredpally, Secunderabad
IFSC code - CNRB0000624
Kindly inform the office after depositing amount to Ph. 7386598974/ 8074042465.

**Note:**This account is only for VV & Literature purchases

Themes for
**July'20 : Evangelism - సౌవార్తీకరణ**
**Aug'20 : Freedom - స్వాతంత్ర్యం**

**Note: Please send your write-ups on or before 15th of every month to editorvv2018@gmail.com**




యవ్వన దశలోనే
అస్తమించాల్సిన నీవు
జ్యోతిర్మయుని వెలుగుతో
వినూతనంగా ఉదయించావు

అంధకార సొరంగం నుండి
భీకర మలుపు తీసుకొని
సర్వాంగ సుందర పరిమళాన్ని
ప్రపంచానికి చాటావు


దైవ జ్ఞానంతో క్రైస్తవ వక్తల ఎదిగి వితండవాదులకు
సమర్ధ వాదివై సువార్తను సూటిగా ప్రకటించావు
గంభీర హితవాక్య బోధనలతో
జ్ఞాన సాహిత్య రచనలతో
మసకబారిన నేత్రాలెన్నో తెరిచావు

బ్రతికిన దినాలన్ని
పరిధిమేర ప్రభుని సేవిస్తూ
అనేకులలో నింపిన వెలుగు
తుదముట్టించిన నీ పరుగు
మాకెన్నటికీ మార్గదర్శకం
ఎప్పటికీ చిరస్మరణీయం

ఈ భువిలో భౌతికంగా అస్తమించినా
యుగయుగాలు నిలిచే
ఆ అనంత ఉదయం పలికింది

– సహో. యస్. ఈశ్వర్
మెహదీపట్నం జోన్

# PEER-GROUP PRESSURE IN THE WORK PLACE



Who is a peer? He/she is a person who is the same age or who has the same social status as you. Peer pressure is strong among young people. They want to be like other people of the same age. This pressure can be seen in all spheres of life. Our focus in this article is on the graduates who are facing peer pressure in their work places. Let me say a word to those unemployed graduates who are qualified and talented but not getting placed any-where. Talent without oppor-tunity can be frustrating. This article will be useful to you as and when you get into a job.

**Our Identity:** We need to be mindful of our identity in Christ in our work place. We are there for a purpose. Just as an EU student is to be a witness in his college, a graduate is expected to be a witness in his work place. When you get into a new job or get transferred to a new place, the first thing you need to do is to make your identity clear. Let them know that you are a Christian not by name alone but by your stand. Earlier the better! Your job-knowledge, work-ethics, dressing, behavior all say something about you. You need not announce. You will be known before long. It is well said that "we witness always but use words sometimes". In Ps 100:3 "It is He who made us, and we are His; we are His people. Peter and John's identity was "these men had been with Jesus"( Acts 4:13). Brother/sister! Do the people in your work place at least know that you are a Christian?

**Our Integrity:** We are to be honest whether any one is seeing or not.(Col 3:22-25).God is watching! The time you reach your work place and depart matter. Let no one question you on your punctuality. Without realizing, you start comparing". If only I had a better vehicle or a better accommodation or a better dress, my colleagues would not have commented". If these thoughts crossed your mind, you are under pressure. Your core values are based on the "Sermon on the Mount" not according to the pattern of the world (the realm of sin). Their value system is different. They expect you to fall in line with them. Compromise or perish is their formula. Friend! Righteousness is right character before God and right action before men. Remember! You are already declared righteous!

**Our Activity:** Finish the task given to you and help others. Be a trouble-shooter than a trouble-maker! Keep the institution's goals in view. Do not cause loss to your institution. Your presence in your office should bring peace. Be a positive influence. Don't do ministry in the office or keep 'counselling' over phone/in person with a student/graduate. Be brief and take it up after office hours. In your work place as an employer/employee you are accountable. Daniel faced such a situation in his office. The administrators and the satraps could find no corruption in him, because he was trustworthy and neither corrupt nor negligent in his conduct of government affairs. They thought of bringing charges which has some thing to do with the law of his God. Praise God! Such a charge brings glory to God! Let us not do/say something to please men. Let the Father in heaven be the judge!

**Support from the Family:** To avoid peer pressure you need to resist the temptation of comparing and grumbling. Your spouse and even children play a key role in this situation. Women compare more than men and pressurize their husbands. In one of the branches I worked, my colleague who was a Christian in the cash department indulged in fraud. He was caught. When I asked him, he confessed with tears in his eyes, that he did it as he was under pressure from his wife. Paul says" I have learned the secret of being content in any and every situation, whether well fed or hungry, whether living in plenty or in want"(Phil 4:12). Our Lord Himself says in Matt 6:32 "For the pagans run after all these things and your heavenly Father knows that you need them". Let greed not overtake your needs. Recently I saw a video clip of Mrs.Sudha Narayanamurthy of Infosys who is the chairperson of Rs.2600 crore company. She told that she has eight cotton sarees. Sometimes their simplicity puts me to shame.

**Sophistry (false logic) from Satan:** This guy can come to us in any guise. He gives lot of "convincing

and logical" reasons why you should purchase it now. He gives discounts, one-time offers, free vacations, huge limits on credit cards, foreign trips what not even the Christian books, Bibles, gadgets you bought because of huge discount or clearance sale. Tell me frankly - did you read them? Please do not make your book shelf or your house a go-down. If a garage-sale is done, we will know how far we got "convinced". He could convince Eve by appealing to her intellect, emotions and will. He made her believe that God has deprived her from becoming like God by knowing good and evil (Gen 3:5). He projected himself as the champion of her rights! How subtle and crafty! Your big car, that costly mobile hand set (some of the apps you don't even know how to use), that smart TV with a big screen you possess- are they possessing you? Our God knows what is best for you. Let not status symbol or false pride mar your thinking. I know one graduate who once told me that " I don't keep a car for more than five years". Whatever be the "well-meaning advice", please cross check with God in prayer and read His word. Take the counsel of men of God. He loves us and will surely guide us.

**Strength from Almighty:** God is more willing to give you wisdom than you are willing to ask. Think of the four throne names of the Messiah in Isa 9:6- Wonderful counselor, Mighty God, Everlasting Father, Prince of peace. There is a great promise in Ps 32:8- I will instruct you and teach you in the way you should go; I will counsel you and watch over you. When Lot was given a choice, he looked over the plain of Jordan which was well watered, like the garden of the Lord, like the land of Egypt, toward Zoar ( this was before the Lord destroyed Sodom and Gomorrah).Lot was carried away. He pitched his tent near Sodom (Gen 13:12). Before long he was living inside Sodom (Gen 14:12) and became one of the elders of Sodom (Gen19:1). The rest is history.

**Present Situation:** One of the core values of UESI is simple life style. This corona pandemic would have taught us how we can live simple life style and still be happy. Once this lock down is lifted, the veil on our minds must be lifted to look to God afresh. We cannot grow spiritually with a materialistic mindset. Why do we compromise in our work place? I think we are afraid of adverse remarks in our confidential reports, denial of promotions, transfer to tough places or being treated like an outcast. We totally forget that God is on the throne. He is sovereign. Fear and faith cannot coexist. Our prayer requests are for cancellation of transfer or change in posting. Why? Because we don't trust God. I did the same mistake of approaching the regional manager to change my posting. He did not do it because God has already willed it otherwise. I went to that place most

reluctantly like Jonah who went to Nineveh. The fluorine in water in my place was 1.7% and that place was 10.5%, like falling from pan into fire. Believe me! We did not drink that water for three years of our stay there! It was a loss making branch in the region for the past ten years. After I joined, it turned the corner, and made profit for the first time to the surprise of our central office. It was adjudged the best rural branch the next year! That very regional manager came to the branch for inspection after two years and offered to transfer me to any branch of my choice in the region! Praise God! I shared this incident to encourage my brothers and sisters. God has bigger plans for your life. God blesses the institution because of the presence of His children! Think of Joseph! From the pit to the palace! He was trained in civil law at Potiphar's place and criminal law in the prison at government's cost! I travelled around serving the Bank and doing ministry at Bank's cost! There is a cost to be paid when we take a stand. We may suffer loss of friends or even face ridicule. Bear it. Those very people would testify about you. Let us learn to be happy than rich!

**Reverse the Trend:** I think it is possible to reverse the trend. We should be on the offensive. Let the world not teach us how to live. We will set the standards for them to follow! I thank God for the teaching we have received and the models we have in UESI to shape our thinking. I admit that there are graduates who are still struggling to come out of this pressure. Some may have even compromised. Don't lose hope! Friend! You are there for a purpose! Mordecai was on duty at the gate but his value system was intact! He feared God more than men. He was loyal to the king. He even reported a conspiracy hatched to murder the king. No reward came along immediately. He continued to be faithful to God. That day is not far when this world would ask His children what is the secret of their peace and success. Suffering is for a time. The clouds will not last long. Other day I was confronted with the question - why at all corona was allowed? We know the answer. We should be the first ones off the blocks to tell the truth that Jesus is coming back soon. Mark Twain once said "A lie can go around the world, while truth is still lacing up her boots". Be the first one to tell the truth! Instead of you following them or aping them, let them come to you seeking solutions. Stop comparing; start convincing. Update your knowledge, be innovative, be loyal and more than anything be faithful to God. In the final analysis it is His pat on the back which matters. Multiply the talents and face Him confidently.

*THERE ARE NO SIGNS FOR RAPTURE. LISTEN TO THE TRUMPET AND GET AIRBORNE!*

**- Bro.T.B.Franklin,**
Retired Bank Manager
Nacharam Zone, Hyderabad





# యుక్త వయస్సులోని పిల్లల పెంపకం

**" తండ్రులారా, మీ పిల్లలను కోపము రేపక ప్రభువు యొక్క శిక్షలోను బోధలోను వారిని పెంచుడి " – ఎఫెసీ 6:4**

పిల్లలు వాళ్ళ బాల్యదశ నుండి కౌమారదశకు (అనగా 13వ సం॥ నుండి 20వ సం॥ లోపు) వచ్చునప్పుడు తల్లిదండ్రులు వారిని పెంచే విధానంలో, వారిని చూచే విధానంలో ఒక చక్కటి అవగాహనతో కూడిన విధానాన్ని అనుసరించాలి. పిల్లలు యుక్త వయస్సుకు వచ్చినప్పుడు వారిలో చోటు చేసుకునే శారీరక, మానసిక వ్యవస్థలలోని మార్పులను ఎంతో జాగ్రత్తగా గమనించగలగాలి.

### యుక్త వయస్సులోని పిల్లలు–ప్రస్తుతపు పోకడలు

ఈ తరంలోని పిల్లలు చాలా నవీనంగా, సంక్లిష్టంగా పెరుగుతున్నారు. ఎన్నో రకాలయిన గాడ్జెట్స్‌ను వాడుతున్నారు. వీరు తెలివైనవారు. వీరికి అనేక పుస్తకాలు, మ్యాగజైన్‌లు, ఇంటర్నెట్ సౌకర్యాలు అందుబాటులో ఉన్నాయి. ఫాస్ట్‌ఫుడ్స్, జంక్‌ఫుడ్స్, కూల్‌డ్రింక్స్ అతిగా సేవిస్తూ, స్మార్ట్ ఫోనుల వాడకం, వాట్సాప్, ఇన్‌స్టాగ్రామ్, ట్విటర్ల వాడకం సర్వసాధారణమయ్యింది.

బయటకు వెళ్ళి ఆడుకొనుటకంటే ఐఫోన్స్, ఐపాడ్స్‌తోనే ఎక్కువగా కాలం గడుపుతున్నారు. పాప్ మ్యూజిక్ వినడం, పబ్స్‌కు వెళ్ళడం, అబ్బాయి/అమ్మాయిల సంబంధాలు కలిగి ఉండడం సామాన్య విషయంగా ఉంది. ఈ యువతరానికి తల్లిదండ్రులు ఎక్కువసార్లు 'నో' చెప్పలేని పరిస్థితి, వారిని కట్టడి చేయలేకపోవడం గమనించగలం. ఈ పరిస్థితే కొంతమేరకు గ్రాడ్యుయేట్ కుటుంబాలలో కూడా కన్పిస్తుంది. మనస్తత్వ శాస్త్రజ్ఞులు కౌమారదశలోని మొదటి సంవత్సరములు, చాలా కఠినమైన దశగా చెబుతారు. ఈ దశలో వారు చిన్న పిల్లలుగా ఉండరు, పెద్దవారిగా కూడా గుర్తింపు పొందరు. ఈ సమయంలో తల్లిదండ్రుల పాత్ర చాలా ప్రాముఖ్యమైంది. వారి పట్ల తల్లిదండ్రులు ఈ క్రింది జాగ్రత్తలు తీసుకొని తమ యుక్త వయస్సులోని పిల్లలను ఒక క్రమపద్ధతిలో పెంచాలి.

### 1.వారిని పెద్దవారిగా గుర్తించాలి

ఈ దశలో వారు, తమను చిన్నపిల్లలుగా చూడకూడదని అనుకుంటారు. వారిని వయస్సు వచ్చినవారిగా గుర్తించాలని కోరుకుంటారు. ఇంట్లో కూడా వారు, తమ స్థానాన్ని స్థిరపరచుకోవడానికి ఇష్టపడతారు. ఇది ఎదిగే పిల్లలలో సర్వసాధారణముగా జరిగే విషయమే కాబట్టి వారికి ముఖ్యమైన గుర్తింపు ఇస్తున్నట్లుగా ప్రవర్తించండి. ఇక వారిని చిన్నవారిగా చూడక, పెద్దలుగా చూడండి. వారిని ఇతరులకు పరిచయం చేస్తున్నప్పుడు వారి స్వంత పేర్లతో సంబోధించండి. వారితో స్నేహితులుగా మెలగడం నేర్చుకోవాలి. ఎదిగిన మగపిల్లలను, ఆడపిల్లలను వేర్వేరు పడక గదులలో నిద్రించుటకు వీలు కల్పించాలి.

ఆడపిల్లలో ప్రొజెస్ట్రానులు, మగపిల్లలో టెస్టోస్టిరాన్‌లు అను హార్మోన్‌లు భౌతికంగా, శరీర ధర్మపరంగా, భావోద్రేక పరంగా అనేక రీతులుగా వారిని ప్రభావితం చేస్తాయి. ఈ మార్పులు మగ పిల్లలకంటే ఆడపిల్లల విషయంలో ఎక్కువగా కనబడతాయి. వారు చాలా సున్నితంగా, సిగ్గరులుగా ఉంటారు. తల్లిదండ్రులు ఈ మార్పుల విషయమై మృదువుగా ప్రవర్తించాలి. ఆడపిల్లలు బాత్రూమ్‌లో చాలాసేపు గడపడం, అద్దం ముందు చాలా సమయం వెచ్చించడం, రకరకాల కాస్మెటిక్స్, సెంట్లు వాడడం, బ్యూటీ పార్లర్లకు వెళ్ళడానికి ఆస్తకి చూపడం గమనిస్తాము. గోళ్ళరంగులు, లిప్స్టిక్‌లు మరియు అలంకరణ పట్ల అధిక శ్రద్ధ చూపిస్తారు. వారి పట్ల కోపం చూపక సన్నిహితంగా వ్యవహరించాలి.

ఇక మగ పిల్లలు ఎక్కువ పొడవు పెరగడం ఈ దశలోనే జరుగుతుంది. వారి దేహంలో జరిగే ఈ మార్పుకు వారి నడకలో బ్యాలెన్స్‌లో కొంచెం తేడా వస్తుంది. కాళ్ళతో ప్రక్కనే ఉన్న తలుపులను, వస్తువులను తన్నడం, పడవేయడం చేస్తారు. వారి మీద అరవకండి. కొన్ని వస్తువులను పగులగొడుతుంటారు, సహనం చూపండి. సన్నని స్వరం బొంగురుగా, దృఢంగా మారుతుంది. వారిని ఎగతాళి చేయకండి. మీ బిడ్డలు ఎదుగుతూ, ఉన్నట్లుండి తమ బట్టలు పొట్టివయ్యాయని చెబుతారు. అది ఖర్చుతో కూడినదైనా, ఇబ్బందిగా అనుకోవద్దు.

ఈ దశలో పిల్లలు వారికంటూ ఇంట్లో ఒక ప్రదేశం ప్రైవసీ కోసం కావాలనుకోవడంలో తప్పులేదు. వారికంటూ ఒక స్వంత టేబుల్, అల్మైరా, పుస్తకాల రాక్ కలిగి ఉండాలనుకుంటారు. వారికి ప్రైవసీని కల్పించండి.

## 2.వారి విషయాలు క్రమపరచుకొనేలా బోధించండి

పిల్లలకు 17-20 సం॥లు వచ్చేటప్పటికి వారికి చాలా మంది స్నేహితులుంటారు. అనేక రకాల పుస్తకాలు, మ్యాగజైన్‌లు చదువుతారు. సి.డిలు తెచ్చుకొని చూస్తారు. ఎక్కువ బ్రాండెడ్ బట్టలు కోరుకుంటారు. కానీ బట్టలు ఎక్కడపడితే అక్కడ పడవేస్తారు. వారి పుస్తకాలు, వస్తువులు ఇల్లంతా చెల్లా చెదురుగా ఉంటాయి. టీ కప్పులు, నీళ్ళ బాటిల్స్ టేబుల్ పై వదిలేస్తుంటారు. తల్లిదండ్రులు ఈ విషయంలో చాలా కలవరానికి గురవుతారు. కానీ చాలా నైపుణ్యంతో వారితో స్నేహితులుగా మెలగాలి. నెమ్మదిగా వారికి, వాటి వాటి స్థానాల్లో పెట్టాలని నచ్చచెప్పాలి. గట్టిగా విసుక్కోవడం అరవడం వల్ల ఫలితం ఉండదు. వారు తిరిగి అరిచే పరిస్థితి రావచ్చు. ఇంట్లో ఏదైనా పనిచేయడానికి పిలిస్తే, ఆ పని పూర్తయ్యాక వారిని మనస్ఫూర్తిగా అభినందించి కృతజ్ఞతలు చెప్పండి. యవ్వన దశలో ప్రశంసలకు వారు చాలా పొంగిపోతారు. అప్పుడే వారు మీకు దగ్గరవుతారు.

ఈ దశలో తల్లిదండ్రులు వారితో స్నేహితులవలె మాట్లాడాలి. మగపిల్లలతో తండ్రి, ఆడపిల్లలతో తల్లి వారికి దగ్గరవ్వాలి. పరిశుభ్రత, దైనందిన జీవితంలోని అలవాట్లు, జీవితంలో ఎదుర్కోబోయే సమస్యల గురించి అన్ని విషయాలు వారితో ఒక కోచ్ లాగా మాట్లాడాలి. వారిని ప్రేమిస్తున్నట్లు వారు గ్రహించగలిగేలా వారికి ప్రేమను పంచాలి.

## 3.వారి ఎదుగుదలలో తల్లిదండ్రులు సహకరించాలి

వారు ఎదుగుచున్నప్పుడు, ఎదుగుదలలోని మార్పులు వారిని భయపెడుతుంటాయి. తల్లిదండ్రులు వారికి ధైర్యాన్ని, ప్రోత్సాహాన్ని ఆధారాన్ని ఇస్తూ వారితో ఉండాలి. ఆడపిల్లలకు ఋతుచక్రం గూర్చి, చార్టుల సహాయంతో, తల్లి వివరణ ఇవ్వాలి. వారికి ప్రత్యుత్పత్తి వ్యవస్థను గూర్చిన అవగాహన కల్పించాలి. బయటవారితో ఎలా మెలగాలో, ఎలా మాట్లాడాలో, ఎలాంటి పరిమితులలో ఉండాలో తల్లిదండ్రులు బోధించాలి.

మగ పిల్లలకు పురుషులలో కలిగే మార్పులను తండ్రి వివరించాలి. రాత్రిపూట కలిగే వీర్యస్ఖలనము (వైట్‌డ్రీమ్స్) నకు కారణాలను తెలుపుతూ వారి మనస్సులో కలిగే అంతర్మధనాన్ని పట్టించుకోవాలి. లేనట్లయితే స్నేహితుల నుండి మరియు చవకబారు పుస్తకాల నుండి చెడు సమాచారం వారికి అందుతుంది. ఇటువంటివి జరిగినప్పుడు అవి దేహంలోని జీవనక్రియలలో ఒక భాగమని బాధపడవలసిన అవసరం లేదని సముదాయించాలి. మగ పిల్లలు ఈ దశలో చేసుకునే హస్తప్రయోగం గూర్చి చర్చించాలి. తండ్రిని మించిన ఆప్తమిత్రుడు ఎవరుంటారు?

యు.ఇ.యస్.ఐ లోని గ్రాడ్యుయేట్ తల్లిదండ్రులు జ్ఞానము గలవారై సరియైన అవగాహన కలిగి పిల్లలతో పాటు ఎదగాలి. ఒక సగటు తల్లిగా, తండ్రిగా ఉంటే ఈ తరం పిల్లలకు సహాయం చేయలేము. జ్ఞానము కలిగి, దేవునిపై ఆధారపడి, ప్రార్థించే తల్లిదండ్రులు మాత్రమే బిడ్డలకు సరియైన ప్రోత్సాహాన్ని, సహాయాన్ని తోడును అందించగలుగుతారు.

## 4.వారికి సమయాన్ని కేటాయించాలి

ఈ దశలో పిల్లలు చాలా రకాలైన సవాళ్లను ఎదుర్కొంటారు. క్రొత్త కాలేజీలో, కోర్సులలో, క్రొత్త తరగతులలో చాలా ఒత్తిడిని ఎదుర్కొంటారు. తల్లిదండ్రులు వారి పిల్లలను ఆత్మీయంగా, మానసికంగా, ఆర్థికంగా, నైతికంగా వారిని ఆదుకోవాలి. పిల్లల సమయాన్ని బట్టి, తల్లిదండ్రుల కార్యక్రమాలను మార్చుకోవాలి. క్రమశిక్షణ, సమయపాలన కలిగిన కుటుంబంలో ఆరాధనకు, కుటుంబ ప్రార్థనకు చక్కని సమయం కేటాయించబడుతుంది.

పిల్లలకు నాణ్యమైన సమయం ఇవ్వలేని తల్లిదండ్రులు చాలా సమస్యలు ఎదుర్కొంటారు. వారి పిల్లలు, ముఖ్యంగా ఆడపిల్లలు, ప్రేమ కోసం ఆలమటిస్తారు. ఒక పురుషుడు ప్రేమగా పలుకరించగానే, ప్రేమ అంటే ఇదే అనుకుంటారు. ప్రేమలో పడే అనేక జంటల వెనుక ప్రేమ ఇవ్వలేని తల్లిదండ్రులు ఉంటారని ఘంటాపథంగా చెప్పగలము.

ఈ లోకాన్ని ఎలా ఎదుర్కోవాలో వారికి విశదపరచండి. జీవితంలో, సమాజంలో ఉండే అనేక విషయాలు వారికి వివరిస్తూ భవిష్యత్తు కొరకు వారిని సిద్ధపరచండి.

## 5.వారి తరాన్ని అర్థం చేసుకోవాలి

తల్లిదండ్రులు తరాల మధ్య ఉన్న అంతరాన్ని గుర్తించాలి.

ఇది కంప్యూటర్ యుగం, ఐ.టి తరం. సమాచారం అతివేగంగా చేరుతున్న దినాలివి. తల్లిదండ్రులకు తెలియని అనేక సంగతులు పిల్లలకు తెలుసు. అందుకే తల్లిదండ్రులు వారితో పాటుగా ఎదగాలి. కంప్యూటర్ వాడడం నేర్చుకోవాలి. వారికి సహాయకరంగా ఉండాలంటే ఎన్నో విషయాలలో జ్ఞాన యుక్తంగా ఎదగాలి.

ఈ తరం టోపి త్రిప్పిపెట్టే తరం. మాసిన, రంధ్రాలున్న జీన్స్, పొట్టి చొక్కాలు, పువ్వుల చొక్కాలు, జుబ్బాలు, ఫ్రాక్స్ వంటి రకరకాల ఫ్యాషన్స్ వారిలో ఉంటాయి. సాయంత్రం ఆలస్యంగా ఇంటికి రావడం, నిద్రపోకుండా మొబైల్‌లో ఛాటింగ్, చదువుకోవడంలో క్రమం లేకపోవడం, స్నేహితులతో అతిగా తిరగడం, గదుల్లో పెద్ద పోస్టర్లు/ బ్యానర్లు అంటించడం, పాశ్చాత్య సంగీతం వినడంలాంటి పోకడలు చూసినప్పుడు తొందరపడ్డొద్దు. ఈ దశ కొంతకాలం మాత్రమే ఉంటుంది. కంగారు పడకుండా, సరియైన సలహాలను సున్నితంగా ఇస్తూ, హుందాగా ఎలా మెలగాలో నేర్పించాలి.

హీరో వర్షిప్ చేసే కుర్రకారుకి, నిజమైన హీరో ఎవరో బోధించాలి. దెబ్బకు దెబ్బ కొట్టేవాడు హీరోకాదని, సహించి క్షమించే వాడే నిజమైన హీరో అని, క్రీస్తు తత్వాన్ని వారికి నెమ్మదిగా, ప్రేమతో వ్యక్తిగత మాదిరి కలిగియుండి చెప్పాలి. మన దేవుడు తన శక్తిని స్వాధీనమందుంచు కొన్నాడని, ఆయన విలువలను, లక్షణాలను పదేపదే బోధించాలి. యేసు క్రీస్తు మన హీరోయని, ఆయన పట్ల విధేయత కలిగి యుండాలని నేర్పించాలి.

## 6.వారి శీలాన్ని, జీవనశైలిని జాగ్రత్తగా గమనిస్తూ ఉండాలి

వారి తీరు గూర్చి ఒక అవగాహనకు వచ్చిన తరువాత అన్ని పరిస్థితులలో వారి ప్రవర్తనను గమనించండి. దిద్దుబాటు అవసరమైనప్పుడు ఖచ్చితంగా ఉండండి కాని మృదువుగా చెప్పండి. విలువలకు వ్యతిరేకమైతే రాజీపడొద్దు. అవసరమైతే గద్దించండి కాని ఈ దశలో వారిపై చెయ్యి చేసుకోకూడదు. బెత్తం ఈ దశలో వాడకూడదు. ఇంట్లో దేవుని వాక్యమే ప్రామాణికమని తెలియపరచండి. వాళ్ళు తప్పులు చేస్తూంటారు. నెమ్మదిగా వివరించి, తప్పును గ్రహించి ఒప్పుకొనేలా చెయ్యాలి. పిల్లలను కౌగలించుకొని, ప్రేమతో లాలించడం మంచిది, అది వారికి ఆదరణ నిస్తుంది. వారి శీలం, జీవనశైలిని జాగ్రత్తగా కాపాడుకొనేలా, వారి వెనుకనే ఉంటూ ప్రోత్సహిస్తూ నడిపించాలి.

## 7.వారిని తల్లిదండ్రులపై పూర్తిగా ఆధారపడకుండా నేర్పించాలి

కొందరు తల్లిదండ్రులు పిల్లలపై అతిశ్రద్ధ కలిగి ప్రవర్తిస్తుంటారు. పిల్లలను వారి నమూనాలుగా మార్చకూడదు. స్వంతంగా మార్కెట్‌లో వస్తువులను ఎంపిక చేయడం, కొనడం, ఒంటరిగా ప్రయాణం చేయడం, వ్యక్తులను దర్శించడం పిల్లలను చేయనివ్వాలి. జవాబుదారీతనంలో డబ్బును వాడడం, లెక్క వ్రాసుకోవడం నేర్పించాలి.

18-20 సం॥ల వయస్సులో, ఇంట్లో బడ్జెట్ వేసేటప్పుడు పిల్లలను కూడా భాగస్వాములనుగా చెయ్యాలి. నాన్నగారు ఎంత డబ్బు తెస్తారు? మనకు రాబడి ఎంత? అప్పు ఎంత ఉంది? చదువులకు ఎంత ఖర్చు? నెల గడవడానికి ఎంత కావాలి? మనకు ఎన్ని ఆస్తులు ఉన్నాయి? ఇలాంటి విషయాల్లో వారు చర్చలో పాల్గొనేటట్లు చెయ్యాలి. దీనివల్ల వారికి బాధ్యత వస్తుంది. కొన్నిసార్లు నెలఖర్చు అంతా వారే నిర్వహించేలా చూడడం మంచిది. దీనివల్ల ఇంటి విషయాలపై అవగాహన ఏర్పడుతుంది.

వారిలో సంపూర్ణ పరిపక్వత రావాలని ఆశించవద్దు. వారి జీవితాలను వారే మలచుకొనేలా మార్గం చూపండి. మీ మీద కాక, దేవునిపై ఎలా ఆధారపడాలో నేర్పించండి.

## 8.వారిని ప్రభువు వద్దకు నడిపించాలి

తల్లిదండ్రుల వల్ల పిల్లలు రక్షణపొందడం ఎంతో ఆశీర్వాదం. వీలైనంతవరకూ వారే తమ పిల్లలను ప్రభువునొద్దకు నడిపించాలి. అంతేకానీ సండేస్కూలు, యూత్ మీటింగ్‌లకు ఆ బాధ్యతను వదిలి వేయరాదు. వారిని గూర్చి కన్నీటితో దేవుని సన్నిధిలో ప్రార్థించాలి. యోబు వలె ఎల్లప్పుడూ ప్రార్థనలో వారిని ఆవరించుకొని ఉండాలి. వారి ఆత్మల రక్షణ కొరకు ఎదురు చూడాలి. పరిశుద్ధాత్మ దేవుని కార్యం వారిలో జరిగి, వారు దేవుని బిడ్డలుగా మారడం కుటుంబమంతటికీ దీవెనకరం. మనలోని నీతి, న్యాయం, విశ్వాసం వారిలోకి ప్రవహించాలి.

## 9.వారికి సెక్స్ మరియు స్త్రీ పురుష సంబంధాలను-తేడాలను గూర్చి బోధించాలి

ప్రపంచము పిచ్చి పట్టినట్లు కామం వైపు పరుగులు పెడుతుంది. మన పిల్లలను ఇంట్లో ఎంత కాపాడినా, బయటి వాతావరణం, వివిధ మాధ్యమాలు, ఇంటర్నెట్, పత్రికలు, టి.విలు, సినిమాలు, అశ్లీల సాహిత్యం, సైబర్ సెక్స్ మొదలైనవి వారిని సతమతం చేస్తున్నాయి. ముందుగానే వారికి లైంగిక జ్ఞానమును శాస్త్రీయంగా బోధిస్తూ, వారి లైంగిక అవయవాలు ఏ రీతిగా పనిచేస్తాయో, పరిశుద్ధతలో మనలను మనం ఏవిధంగా కాపాడుకోవాలో తెలియజేయాలి. లైంగిక కోరికలు ఈ దశలో సహజం కనుక వాటినుండి తప్పించుకోవడానికి ఆటలు, పాటలు, వాయిద్యాలు, సంగీత సాధన, వ్యాయామం మొదలగు వాటి వైపునకు వారిని ప్రోత్సాహించాలి. వివాహానికి ముందు సెక్స్ వారిని ఎంతో పతనానికి గురి చేస్తుందని అవగాహన

నివ్వాలి. మంచి పుస్తకాలను చదివించాలి. 20 సం॥లు దాటిన వారికి వివాహమునకు సిద్ధపాటు, ప్రార్థన చేయడం, గౌరవంగా మెలగడం నేర్పించాలి. ఒకవేళ పొరబాటు దొర్లితే, వారితో నిలిచి దాని నుండి బయటపడేటట్లు వారికి ఊతమివ్వాలి.

### 10.వారికి తల్లిదండ్రులే మార్గదర్శకులుగా ఉండాలి

తల్లిదండ్రుల మధ్యనున్న ప్రేమానురాగాలు, వారికి చిరస్మరణీయంగా మిగిలిపోవాలి. మంచి సాక్ష్య జీవితాన్ని కలిగి దేవుని భయంతో, వాక్యానుసారమైన మాదిరి ప్రవర్తనతో జాగ్రత్తగా ఉండాలి. పిల్లలు ఉన్నతమైన విలువలను తల్లిదండ్రుల జీవితాల్లో చూడగలగాలి. అంతేకాదు, ఇంట్లో సరదాగా నవ్వులాటలు, ఆటవిడుపులు ఉండనివ్వాలి. ఒకరకంగా మీ ఇంట్లో భవిష్యత్తు తండ్రులు, తల్లులు, భార్యలు, భర్తలు రూపుదిద్దుకుంటున్నారన్న సంగతి మరవవద్దు. మీరు చేసే నిర్ణయాలు పిల్లలు చేయబోయే నిర్ణయాలపై ప్రభావితం చూపుతాయి. మోషే తల్లిదండ్రులు రాజాజ్ఞకు భయపడలేదు. మోషే స్థిరబుద్ధిగలవాడై రాజాగ్రహమునకు భయపడలేదు. వారు విశ్వాసముతో మోషేను దాచిపెట్టారు. మోషే విశ్వాసముతో ఐగుప్తు ధనముకంటె క్రీస్తు విషయమైన నింద గొప్ప భాగ్యమని ఎంచుకున్నాడు. భవిష్యత్తులో పిల్లలు చేసుకునే ఎంపికలు సరియైనవిగా ఉండుటకు తల్లిదండ్రుల మాదిరి ఎంతో అవసరం. వారిలో నాయకత్వ లక్షణాలు పెంపొందించడం మన బాధ్యత.

### ముగింపు

పిల్లలను దేవుని కొరకు పెంచడం గొప్ప ఆధిక్యత. బిడ్డలను విశ్వాసంలోనికి నడిపించడం తల్లిదండ్రులకు ఒక పోరాటం. వారిని బాధ్యత గల పౌరులుగా, సమాజ శ్రేయస్సు, సంఘ అభివృద్ధికి పనిముట్లుగా తీర్చిదిద్దడం ఒక గొప్ప సవాలు. ఈ మహత్తరమైన కార్యాన్ని నెరవేర్చి, తమ పిల్లలను తిరిగి దేవుని చేతిలో పెట్టాలి. దేవుడే వారిని స్థిరపరచి, రక్షించి, దీవించి ఆయన మహిమార్థమై నిలబెట్టుకుంటాడు. ఆది.కా 18:19 లో అబ్రహామును గూర్చి దేవుడు గొప్ప సాక్ష్యమిస్తున్నాడు. తల్లిదండ్రులమైన మనం ఇలాంటి సాక్ష్యాన్ని కలిగియుందాం. చక్కటి మాదిరిగల తల్లిదండ్రులుగా ఉండుటకు దేవుడు మనకు సహాయం చేయునుగాక!

– సహో.సిహెచ్.మోషే బాబు
ఓ.యు జోన్



## దేవునికే మహిమ

యు.ఇ.యస్.ఐ-టి.యస్ డి.ఎఫ్.డి వారు నిర్వహించిన OT సర్వే, NT సర్వే, ఆన్‌లైన్ CMTC 2020 దేవునికి మహిమార్థంగా మరియు పాల్గొన్న వారందరికి ఎంతో ఆశీర్వాదకరంగా ఉండినందుకు ఆ దేవాది దేవునికే మహిమ కలుగును గాక!

OT సర్వేకు సుమారు 425 మంది, NT సర్వేకు సుమారు 540 మంది హాజరైనారు. చాలామంది తమ కుటుంబాలతో హాజరైనట్లు తెలియజేసారు. OT సర్వే యు.ఇ.యస్.ఐ-టి.యస్ ప్రెసిడెంట్ గారైన సునీల్ అన్న ప్రార్థన, పరిచయ మాటలతో ప్రారంభించబడి యు.ఇ.యస్.ఐ-టి.యస్ ఎగ్జిక్యూటివ్ సెక్రటరీ, ఆనంద్ రాజ్ అన్న ఫైనల్ ఛాలెంజ్‌తో ముగిసింది. NT సర్వే టి.యస్-ఇ.జి.యఫ్ సెక్రెటరీ, ఆడమ్ కుమార్ అన్న ప్రార్థన, పరిచయ మాటలతో ప్రారంభించబడి టి.యస్-ఎస్.డి.సి మెంబర్, టి.బి.ఫ్రాంక్లిన్ అన్న ఫైనల్ ఛాలెంజ్‌తో ముగిసింది. సహో. చంటి హాంకాంగ్ నుండి మూడు రోజులు OT సర్వే, మూడు రోజులు NT సర్వే ఎంతో అర్థవంతంగా, సులభతరంగా, పాఠకులందరికీ ఆశీర్వాదకరంగా తీసుకున్నారు.

ఆన్‌లైన్ CMTC 2020 మే 20 నుండి మే 27 వరకు ఎంతో ఆశీర్వాదకరంగా జరిగింది. మొత్తం 131 మంది డెలిగేట్స్, 68 మంది విద్యార్థులు (బాలురు - 35, బాలికలు - 33), 20 సింగిల్ గ్రాడ్యుయేట్లు , 43 గ్రాడ్యుయేట్ ఫ్యామిలీస్ క్రమంగా అన్ని సెషన్స్‌కు హాజరు కాగా, కొందరు ప్రత్యేకంగా పాల్గొన్నవాళ్ళు, స్టాఫ్ మరియు రిసోర్స్ పర్సన్స్‌తో క్యాంపు ఎంతో అర్థవంతంగా జరిగింది. ఈ క్యాంపును సహో.శ్రీనివాస్ (స్టాఫ్) ఫ్యామిలీ డైరెక్ట్ చేయగా, దేవుడు క్యాంపు స్పీకర్స్ అందరిని ఎంతో ప్రభావంతంగా వాడుకున్నారు . డివోషన్స్‌ను సహో. ప్రేమ కుమార్ (స్టేట్ సెక్రటరీ, యు.ఇ.యస్.ఐ-ఏ.పీ) మరియు సహో. రంగనాథ్ (వైజాగ్) గార్లు తీసుకోగా. డాక్ట్రిన్స్‌ను సహోదరి గౌరీ కుమారి (తెనాలి) మరియు సహో.వెంకట రమణ (మిరియాలగూడ) బోధించారు. పిబియస్‌ను సహో. కోదండ రామ్ (హైదరాబాద్) , జిబియస్‌ను సహోదరి మాధవి (స్టాఫ్) గార్లు అర్థవంతంగా బోధించడమే కాక చక్కగా డెలిగేట్స్ అందరిచే ప్రాక్టీస్ చేయించారు. ప్రాక్టికల్ టాక్స్ అయిన Student Initiation, Event Management, Christian Etiquette, Identifying the Spiritual Gifts, Hand Book సెషన్స్‌లో డెలిగేట్స్ అందరూ, వారు రోజువారీ ఎదుర్కొనే ఎన్నో సమస్యలకు చక్కటి గైడెన్స్ పొందారు. డెలిగేట్స్ అందరూ Online Teaching, learning, two by two మరియు online learning తో ఈ చారిత్రాత్మక ఆన్‌లైన్ CMTC 2020 లో ఎన్నో కొత్త విషయాలు నేర్చుకోవడమే కాక ఎన్నో మధురానుభూతులను పొందారు. రాబోయే రోజులలో ఈ CMTC లో తర్ఫీదు పొందిన వారంతా తమ జీవితాలను, తెలంగాణ పరిచర్యను దేవుని విలువలతో ప్రభావితం చేయులాగున ప్రార్థించండి.

ఈ ప్రోగ్రామ్స్‌కు సహకరించిన వారందరికీ, ప్రత్యేకంగా కోదండరామ్ అన్నకు, రాయ్‌కు, స్టాఫ్‌కు, ఎగ్జిక్యూటివ్ కమిటీకి, డి.యఫ్.డి టీమ్‌కు ప్రత్యేకమైన వందనాలు.

- సహో. యమ్.బాబి,
సెక్రటరీ, డి.ఎఫ్.డి,
యు.ఇ.యస్.ఐ-టి.యస్



ప్రత్యేకం

# What will people say!!

"What will people say"- is probably the most heard sentence during our lifetime. This sentence is a very subtle way peer pressure in built into our lives.

The common misconception about peer pressure is that it is prevalent among teenage children, students or young adults. It is perhaps because we can clearly see who or what is influence of their actions. However, it is in all of us irrespective of age or gender.

Peer pressure is an unspoken influence that we burden ourselves with. It is an unhealthy competition in which we are trying to be a version of someone else or trying to replicate their actions. The foundation for this competition is likely laid down by our parents and then built on it by the ones close to us. Obviously, we cannot forget the role of social media in influencing majority of our decisions.

There are two aspects to peer pressure - a.Getting influenced by others and b.Influencing others. Unknowingly, we try to infuse this competition into people close to us to make them into a version that is acceptable to the external world or into a version that is acceptable to us. This is what I mean by influencing others. You must be wondering how we do this. A simple example is when we compare our children, students, graduates, friends, family, colleague etc to be like someone else. Over a period of time, it becomes a part of our life, a habit that we don't talk about. May be this is the reason graduates don't have sessions on peer pressure.

There is a difference between motivating a person to be better at their skills, talents and abilities and comparing that person to be like someone else or like that way you want them to be. While the former is encouraging them to be better, the latter is putting them under pressure.

Unfortunately, this competition is not restricted to just comparing ourselves and trying to emulate the people we see or hear about, in aspects like studies, job, marriage, buying decisions or bringing up children. It plays an important part in our ministry as well. When you tell yourselves that you can take a bible study/preach better than someone, you are under peer pressure. When you feel happy that you are giving more than anyone else in your EU or EGF, you are under peer pressure. When you think you are mentoring better than others, you are under peer pressure. These are just a few examples of how all of us may be putting ourselves under peer pressure.

While Apostle Paul mentions in Galatians 5:1, that, '*It is for freedom that Christ has set us free. Stand firm, then, and do not let yourselves be burdened again by a yoke of slavery*'. We put ourselves and others that we influence, under this yoke of peer pressure.

The downside of this unhealthy competition is that it takes the focus away from what the Lord wants us to be to what we want to be and how we want others to be. Instead of fulfilling His plans to be more like Him, we tend to fulfill our plans to be more like others. Others here can be our pastor, leaders in UESI, mentors, family, friends or social media posts/ entertainment characters.

## Impact of peer pressure on us:

- Makes us forget that we are made uniquely (Psalm 139:13)
- Diverts us from God's specific purpose (Eph 2:10)
- Neglect our skills, gifts and talents (I Pet 4: 10, Exo 35:10, Rom 12:6)
- Live with discontentment
- Fill us with jealousy towards others
- Make decisions that harm us, our family and the body of Christ

While we have extensively discussed about the affects of peer pressure, we can also overcome and break this bondage since the *'because the one who is in you is greater than the one who is in the world' (I John 4:4).*

Since we looked at both the aspects of peer pressure, let us also see the steps we can take to break the bondage with the Lord's help.

## a.How can you stop getting influenced

- **Understand** the motivation for your actions
- **List** down the areas in which you are influenced by others
- **Live** according to God's purpose for your life
- **Convert** your biblical understanding into practical application
- **Know & utilize** your gifts, skills and talents
- **Evaluate** your progress regularly and make changes
- **Pray** at all times

## b.How can you stop influencing others

- **Realize** that God made each of us unique
- **Know** that everyone's purpose is different
- **Identify** their strengths, skills and talents
- **Encourage** and don't compare
- **Redefine** your expectations based on their capabilities

We can turn this pressure from peers into a pleasure for becoming like Christ and into encouraging others to be like Christ.

Don't lose out a key role as 'YOU' in God's story for a part time role as 'SOMEONE'.


> **(15v) Be very careful, then, how you live - not as unwise but as wise,**
> **(16v) making the most of every opportunity, because the days are evil**
> **- (Eph 5:15,16)**

- **Bro.Andrew Lazarus**
HCU Zone, Ranga Reddy

# పుస్తక పరిచయం

లైబ్రరీ

**Book : The Power of a Praying Wife**
**Author : Stormie Omartian**
**Publication : Harvest publications**
**Pages : 203 Price :149/-**






It's dream for every couple to grow old with their spouse, and to have a great and blessed years of together-ness in their marriage. But today's challenges can make a fulfilling marriage seem like an impossible dream. We try to resolve marriage conflicts by human tactics like nagging, arguing, talking constantly to others. Instead of complaining to them or about them, we have to take our concerns and grievances to GOD. It's best thing to take it to God so He can handle and has the power to change things. God delights in doing the impossible if only we would ask. This book is a wonderful guide to help wives to navigate through issues and/or build relationship with their husbands.

Stormie Omartian shares how God can strengthen your marriage as a wife you pray for your husband concerning key areas in his life including his wife (interestingly i.e. you), his spiritual walk, his emotions, his role as a leader, his faith and his future and many more… in her Book "THE POWER OF A PRAYING WIFE. Intercession is the highest expression of love and the most valuable gift to someone you love most.

You can be encouraged by the author's own experiences along with Bible verses and simple prayers included in each chapter. Join the millions of women who have been blessed by this life changing look at the power of a wife's prayer. This book is a must read any woman of faith both married and yet to be married. It is also available in Telugu as "Praardhinche Bhaarya Yokka Shakti" by Good shepherd (OM) publications. Stormie is an award winning bestselling author of POWER OF A PRAYING series (more than 39 million books sold). Her some other books include Lead Me, Holy Spirit; Prayer Warrior, Out of Darkness

**- Sis. Madhavi Gaddam**
Staff Worker, Hyderabad



## తెలుగు క్రైస్తవ కవి సార్వభౌముడు

# కే.శే.పురుషోత్తమ చౌదరి

## (1803-1890)

*The first preacher who was raised up in the American Baptist Telugu Mission to assist their pioneer missionary - Rev.Mr.Day*

పురుషోత్తమ చౌదరి తెలుగు క్రైస్తవ వాగ్గేయకారుడు. క్రైస్తవ మత ప్రచారం కొరకు అనేక కావ్య రచనలు చేసిన తొలి తెలుగు కవి. అనేక క్రైస్తవ పద్య కృతులను, కీర్తనలను రచించి తెలుగు క్రైస్తవ కవి సార్వభౌముడు గా ఖ్యాతిని పొందాడు. తాను రాసిన కీర్తనలను స్వయంగా గానం చేస్తూ ఆంధ్ర, ఒరిస్సా, కర్ణాటక రాష్ట్రాలలో సువార్తను ప్రకటించాడు. ఆయన పేరు వినని మరియు ఆయన పాట పాడని తెలుగు క్రైస్తవుడు ఉండడు అనుటలో అతిశయోక్తి లేదు.

పురుషోత్తమ చౌదరి కవి జీవితం, రచనలు తెలుగు క్రైస్తవ సమాజంలో చెరగని ముద్ర వేశాయి. క్రైస్తవ సంఘ ఆరాధనలో ఈ మహనీయుని రచనలు అంతర్భాగమైపోయాయి. సంవత్సరాలు దొర్లిపోతున్నా ఈ కవి పట్ల, ఆయన రచనల పట్ల భక్తులకున్న అభిరుచి, అభిమానం అంతకంతకు పెరుగుతూనే వుంది. తెలుగు క్రైస్తవ లోకానికి మరుపురాని మధురకవి పురుషోత్తమ చౌదరి.

### బాల్యం మరియు కుటుంబ సాంప్రదాయాలు

పురుషోత్తమ చౌదరి 1803 సెప్టెంబర్ 5వ తేదీన పశ్చిమ బెంగాల్‌లోని గంజాం జిల్లా మదనాపుర గ్రామంలో జన్మించారు. ఆయన తల్లిదండ్రులు కూర్మానాథ చౌదరి మరియు సుభద్రాదేవి చౌడ రాణి. వీరి పూర్వీకులు పశ్చిమ బెంగాల్ నుండి ఒరిస్సా ప్రాంతానికి వచ్చి స్థిరపడిన బెంగాల్ బ్రాహ్మణులు. ఆయన తండ్రి పర్లాకిమిడి రాజుల యొద్ద ఆస్థాన కవిగా ఉండేవాడు. తమ మతాచారాల ప్రకారంగా ఏడు సంవత్సరాల వయస్సులోనే ఆయనకు ఉపనయనం జరిపి, గాయత్రీ మంత్రాన్ని ఉపదేశించారు.

బాల్యం నుండే పురుషోత్తమ చౌదరి మత నిష్ఠ కలిగి ఉండేవారు. నిరంతరం విగ్రహారాధన, తీర్థ యాత్రాలతో పాటు తన భుజాల పై వైష్ణవ సూచకాలైన శంఖు చక్రాలను కూడా కాల్పించుకున్నాడు. 1823 లో ఆయన వివాహం తన మేనమామ కుమార్తెయైన రాధామణి దేవిని వివాహం చేసుకున్నాడు. సంస్కృతం, ఒరియా, తెలుగు భాషలలో ప్రావీణ్యతను సంపాదించి 20 సంవత్సరాల వయస్సులోనే కవిత్వం రాయడం ప్రారంభించాడు. క్రైస్తవ్యాన్ని స్వీకరించక మునుపు కూడా చాలా హైందవ మత సంబంధిత భక్తి రచనలను చేశారు.

### క్రీస్తుతో పరిచయం

పురుషోత్తమ చౌదరి తన అన్నగారైన జగన్నాథ చౌదరి వద్ద కొంతకాలం పనిచేశారు. అప్పుడే ఆయనకు క్రైస్తవ్యం గురించి తెలుసుకోవాలనే ఆసక్తి కలిగింది. ఆ సమయంలో ఆయనకు విలియం కేరీ తెలుగులో ముద్రించిన కరపత్రం లభించింది. అది చదివిన తరువాత మరింత ఆసక్తి పెరిగి అక్కడి మిషనరీలైన హెలెన్ నాట్, విలియం డాసన్‌లను కలిశారు. అప్పటికే రెవ. ప్రిచెట్ 1818 లో తెలుగులో అనువదించిన నూతన నిబంధన ప్రతి ఆయనకు అందింది. వాక్యాన్ని చదివిన తరువాత పరిశుద్ధాత్మ దేవుడు అనేక విషయాలు బయల్పరచడంతో ఆయనలో విశ్వాస కార్యం జరిగింది. తాను అంతవరకు అనుసరిస్తున్న మతాచారాలు, విగ్రహారాధన, తీర్థయాత్రలు తప్పు అని గ్రహించారు. 1833 అక్టోబర్

6 న క్రీస్తును అనుసరించాలని నిర్ణయించుకున్నారు. తన తోటి క్రైస్తవులతో కలిసి ఆరాధిస్తూ

**"మా యేసు క్రీస్తుని – మరుగు గల్గెనురా**

**నా యాత్మ ఘన రక్ష – నగము నెక్కెనురా"**

అనే కీర్తనను పాడారు. అది తెలుగులో వెలువడిన మొదటి క్రైస్తవ గీతం.

## క్రైస్తవునిగా ఎదుర్కొనిన శ్రమలు

పురుషోత్తమ చౌదరి క్రైస్తవుడు అయిన తరువాత కుటుంబ సభ్యుల నుండి మరియు తన గ్రామస్తుల నుండి ఎన్నో శ్రమలను పొందారు. ఈ శ్రమలు ఆయనలో నిరాశ కలిగించక తాను పొందిన రక్షణానుభవాన్ని ఇతరులకు ప్రకటించాలనే తృష్ణను పెంచాయి. 1836 ఏప్రిల్ 3న ఆయన భార్య కూడా క్రీస్తును అంగీకరించింది. ఆ సంవత్సరమందే పురుషోత్తమ చౌదరి మిషనరీగా అభిషేకం పొందారు. అనేక శ్రమలు, తిరస్కారాలకు గురైనప్పటికీ, విశ్వాసంలో వెనుకడుగు వేయకుండా వేలకొలది మైళ్ళు కాలినడకన ప్రయాణించి ఆంధ్రదేశం అంతటా పర్యటించి విస్తృతంగా పరిచర్య చేశారు.

ప్రభువును విశ్వసించినందుకు కొందరు దూషణలాడారు, కొందరు పరిహసించారు, కొందరు బంధించి హింసించాలని ప్రయత్నించారు, కొందరు అనేక విధములుగా వేధించారు. కాని ఆయనకు నిర్భయంగా, నిస్పృహ చెందక ఉండటానికి క్రీస్తే ధైర్యాన్ని ఇచ్చేవాడు.

## క్రీస్తు పరిచర్యలో పండితుడు

పురుషోత్తమ చౌదరి పర్లాకిమిడిలో ట్యూటర్‌గా పనిచేస్తున్న కాలంలో హెలెన్ నాట్ అనే మిషనరీ లూకా సువార్త మరియు రెండు కరపత్రాలను ఇచ్చారు. ఆయన పురుషోత్తమ చౌదరిని మద్రాసు పంపాలని తలంచినప్పటికీ కటక్‌లోని బాప్టిస్ట్ సంఘ ఆహ్వానం మేరకు అక్కడికి వెళ్లారు. 1834లో బ్రెట్ గారితో కలిసి ఒరిస్సా, ఆంధ్ర మరియు కర్ణాటకలోని భళ్ళారి ప్రాంతాలలో పర్యటించి దేవుని వాక్యాన్ని ప్రకటించారు. తాను రచించిన 'సువార్త బూర' పద్య కావ్యాన్ని కూడా వెయ్యి కాపీలు ముద్రించి ప్రజలకు పంచిపెట్టారు. ఆయన ప్రసంగాలలో ప్రాముఖ్యంగా "గుడ్డివాడు వేరొక గుడ్డి వానిని నడిపించలేడు, ఆవిధంగానే పాపంతో నిండిన దేవతలు పాపులను రక్షించలేవు" అని ప్రకటించేవారు. ఈయన విశాఖపట్నం మరియు చుట్టుప్రక్కల గ్రామాలలో సువార్త పరిచర్యను చేశారు. మరియు తన బంధువులు, గ్రామస్తులు వెలివేసినప్పటికీ పర్లాకిమిడి మరియు దాని చుట్టు ప్రక్కల గ్రామాల్లో సువార్తను అందించారు. సాధ్యమైనంతవరకు ప్రతి దినము సాయంత్రము సువార్త ప్రకటన నిమిత్తము పొరుగూర్లకు వెళ్ళేవారు. అగ్రహారాలలో బ్రాహ్మణులకు, సంస్థానాలలో రాజులకు వ్యక్తిగతంగా సువార్తను ప్రకటించేవారు.

తెలుగు ప్రజల మధ్య ఆయన చేసిన పరిచర్యకు సంతృప్తి చెందిన మిషనరీలు ఆయనను గంజాం జిల్లాలో పాస్టర్‌గా నియమించారు. అక్కడ ఆయన 7 సంవత్సరాలు నివసించి పరిచర్య చేశారు. తరువాత 6 సంవత్సరాలు చిరాకోల్ నందు పరిచర్య చేశారు. 1851లో తన భార్య మరణించిన తరువాత ఆయనను విశాఖపట్నం బదిలీ చేశారు. అక్కడ బైబిల్ అనువాదంలో మిషనరీలకు సహాయపడుతూ అనకాపల్లి, యలమంచిలి, తుని, పీఠాపూర్, సామర్లకోట, పెద్దాపురం, కాకినాడ మొదలగు ప్రాంతాలలో సువార్తను ప్రకటించారు. 1862లో చిట్టివలసలో సువార్త ప్రచారకునిగా ఉండి భీమిలి పట్నం మరియు పోలేపల్లిలో ఆదివారం సాయంత్రాలు పరిచర్య చేసేవారు. ఈ కాలంలో ఆయన కుటుంబ సభ్యులలో అనేకులు ప్రభువుని విశ్వసించి బాప్తిస్మం తీసుకున్నారు.

## క్రైస్తవ సాహిత్య సంపద

పురుషోత్తమ చౌదరి మొత్తం 130 వరకు భక్తి గీతాలను రచించి క్రైస్తవ లోకానికి కానుకగా ఇచ్చారు. ఈ పాటలన్నీ భక్తి పూరితమైనవే కాక, సాహితీ సంపదతో నిండి ఉంటాయి. ఈ పాటలన్నీ దైవారాధనలోనే కాదుగాని మన ఆత్మ పరిశీలనకు కూడా ఎంతో ఉపకరిస్తాయి.

1845వ సంవత్సరంలో ఆయన తన కుటుంబంతో కలిసి శ్రీకాకుళములో పరిచర్య చేయుటకు అక్కడి మిషన్ వారు అన్ని ఏర్పాట్లు చేశారు. ఆత్మీయ బల సమృద్ధి కలిగి జయజీవితము జీవించడానికి సాధ్యమైనప్పుడు తన రక్షకుని యెడల కృతజ్ఞతతో దేవుని స్తుతిస్తూ "యెహోవా నా మొరలాలించెను" అనే అమోఘమైన భక్తి భావగర్భితమైన కీర్తనను రచించారు.

పురుషోత్తమ చౌదరి రక్షణ చరిత్ర, నిస్తార రత్నాకరము అనే రూపకాలను క్రీ.శ 1846లో రచించారు. ఇవి తెలుగు సాహిత్యంలోనే మొట్టమొదటి

క్రైస్తవ సంగీత రూపకాలు. 'సత్య భజన' పేరిట ఒక భజన గీతాల సంకలనాన్ని 1874లో రచించారు. ఈ భజన గీతాల గ్రంథాలలో ప్రతి కీర్తనకు ముందు తెలుగు వర్ణమాలలో ఒక్కొక్క అక్షరాన్ని అక్షర క్రమంలో ప్రారంభాక్షరంగా ఉపయోగిస్తూ కంద పద్యాలను రచించారు.

ఈయన అనేక పద్య కావ్యాలను రచించారు. వాటిలో రెండు శతకాలు, యేసునాయక శతకము మరియు యేసు క్రీస్తు ప్రభు శతకము అనువాటిని రచించారు. 'పంచ రత్నములు' అనే సీస పద్యాల సంకలనం, క్రైస్తవ నీతి ప్రకాశము మరియు సత్యవేద సారము అనే పద్యకావ్యాలను రచించారు. కులాచార పరీక్ష, ముక్తిమార్గ ప్రదర్శనము, మనసే మూలము, అంధకార నాశనము, మొదలగు పత్రికలు కూడా రచించారు. క్రీ.శ 1845లో రచించిన 'యేసు నాయక శతకము 'తెలుగు శతక వాఙ్మయంలో మొట్టమొదటి శతకం.

ఆయన తన రచనలలో విగ్రహారాధనను ఖండించారు. ఆయన రాసిన ప్రతి పాట తన స్వీయ జీవితానుభవ లోతుల్లో నుండి పెల్లుబికినదే. అందుకే ఈనాటికీ తెలుగు క్రైస్తవ సాహిత్యంలో అవి సజీవంగా నిలిచాయి.

పురుషోత్తమ చౌదరి జీవితంపై, ఆయన పాటలలోని సంగీత సాహిత్యాల పై అనేక పరిశోధనలు చేశారు. ఈ కవి వ్రాసి గానం చేసిన కొన్ని కీర్తనలు

**మంగళమే యేసునకు – మనుజావాతారునకు**

**దాసుల ప్రార్థన దప్పక యొసిగెడు**

**నన్ను గన్నయ్య రావే నా యేసు – నన్ను గన్నయ్య రావే నా ప్రభువా**

**త్రాహిమాం క్రీస్తు నాథ – దయజూడ రావే**

**యెహెూవా నామెుర లాలించెను**

**ఉన్నపాటున వచ్చు– చున్నాను నీ పాద – సన్నిధికో రక్షకా**

**రారే మన యేసుస్వామిని – జూతము కోర్కెలూర**

**యేసు నామమే పావనము మాకు – యేసే గదా నిత్య జీవనము**

**'పయనమై యున్నానయ్య'** అనే పాట పురుషోత్తమ చౌదరి రచించిన చివరి కీర్తన.

## ముగింపు

పురుషోత్తమ చౌదరి 18 రోజులు కాలినడకన పాటలు పాడుకుంటూ మద్రాసు వరకు వెళ్లారు. 150 ఏళ్ల క్రితం శ్రీకాకుళంలోని తెలుగు బాప్టిస్టు చర్చిని ఆయన స్వహస్తాలతో నిర్మించారు. ఆయన భార్య శ్రీకాకుళంలోనే మరణించారు. 67 ఏళ్ల వయస్సు వరకు ఆంధ్ర దేశంలోనే ఉండి, జీవిత చరమాంకాన్ని కటక్ లోని తన పిల్లల దగ్గర గడిపారు. 1882లో కను చూపు పూర్తిగా మందగించిన సమయంలో తన కుమార్తెను పిలిపించుకొని "సకలేంద్రియములారా – చాలు మీ పని దీరె" అనే పాటను పాడి ఆమెచే వ్రాయించారు. చివరకు 1890, ఆగష్టు 26న తన 87వ ఏట ప్రభువు సన్నిధిని చేరుకున్నారు.

పురుషోత్తమ చౌదరి గారిని తెలుగు క్రైస్తవ లోకానికి దేవుడు అనుగ్రహించిన బహుమతిగా భావించవచ్చు. ఈయన రచనలకంటే వ్యక్తిగత క్రైస్తవ కవిత్వం ఎంతో విశిష్టమైనది. ఇప్పటికీ వివిధ సంఘాలలో ఆయన రాసిన కీర్తనలను ఆలపిస్తారు. హైందవ సాహిత్యంలో అన్నమయ్య, రామదాసు, త్యాగరాజుల వలె క్రైస్తవ భక్తి సాహిత్యంలో ఆధ్యాత్మిక ప్రచారం చేసిన వాగ్గేయ కారునిగా పురుషోత్తమ చౌదరి పేరు క్రైస్తవ లోకంలో చిరకాలం దేవుని మహిమార్థమై నిలచి ఉంటుంది.

పురుషోత్తమ చౌదరి కవి మరణించిన ఆయన కీర్తనలు క్రైస్తవ గృహాలలో, సంఘాలలో గానం చేయు నప్పుడెల్ల కొందరిలో దైవస్తుతి, కొందరిలో పాపభీతి, కొందరిలో పాప పశ్చాత్తాపము, కొందరిలో ఆత్మా నందము, కొందరిలో కృతజ్ఞత, కొందరిలో శాంతి, కొందరిలో మోక్షాపేక్ష, కొందరిలో శాశ్వత నిరీక్షణను కలిగిస్తున్నాయి. యూట్యూబ్ లోని ఆంధ్ర క్రైస్తవ కీర్తనలలోని ఆయన పాటలను విని నేర్చుకొని కుటుంబ ఆరాధనలలో ఆలపించి ఆత్మీయ మేలులను పొందాలని ఆశిస్తున్నాను.

(పై వ్యాసం పురుషోత్తమ చౌదరి కవి మనుమడు బాబు జాన్ చౌదరి 1935లో రాసిన ఆంధ్ర క్రైస్తవ కవి సార్వభౌముడు–పురుషోత్తమ చౌదరి అను పుస్తకం నుండి మరియు ఇంటర్నెట్ వనరుల ఆధారంగా సమకూర్చబడింది)

**– సహెూదరి. రూత్ వినయ్,**

రంగారెడ్డి



# జూన్ 2020

# ప్రార్థనాంశాలు

**ఈస్ట్ తెలంగాణ**

రీజనల్ కో–ఆర్డినేటర్ – సహో. వేణు

డిస్ట్రిక్ట్ కో–ఆర్డినేటర్స్: ఖమ్మం – సహో. దయాకర్

వరంగల్ – సహో. యం. అనీల్

స్టాఫ్: సహో. రాజేష్ దాసరి

స్టాఫ్ కో–ఆర్డినేటర్ సహో. ఎల్. శ్రీధర్

గ్రాడ్యుయేట్ హెల్పర్: సహో. కె. కిరణ్ కుమార్

**వరంగల్:** కరోనా క్లిష్ట పరిస్థితిలో దేవుని కాపుదల బట్టి స్తుతించండి

సిస్టర్ లత (స్టూడెంట్) ఆరోగ్యం, స్టూడెంట్స్ ఆత్మీయ ఎదుగుదల, ఆరోగ్యం, మాదిరికరమైన జీవితం, స్టాఫ్ కుటుంబం, గ్రాడ్యుయేట్ హెల్పర్ బ్రదర్ కిరణ్ ఆరోగ్యం మరియు భవిష్యత్తు, సిస్టర్ సుధ అనిల్ మరియు ఝాన్సీల ఆరోగ్యం మరియు సుఖప్రసవం, బ్రదర్ చందు స్టడీస్, ఆరోగ్యం మరియు పొరుగు వారికి సువార్త ప్రకటించునట్లు, బ్రదర్ అజిత్ ఆత్మీయ ఎదుగుదల మరియు ఇంగ్లీష్ మెరుగు పరచుకొనునట్లు ప్రార్థించండి

**జనగాం:** కరోనా పరిస్థితిలో స్టూడెంట్స్ మరియు గ్రాడ్యుయేట్ల కాపుదల కొరకు ప్రార్థించండి

**ఘనపూర్:** కరోనా పరిస్థితిలో స్టూడెంట్స్ మరియు గ్రాడ్యుయేట్ల కాపుదల కొరకు స్తుతించండి

ఇంటి వద్ద ఉన్న స్టూడెంట్స్ దేవునితో సమయం మంచిగా గడుపుటకు, స్టూడెంట్స్ ఎగ్జామ్స్ కొరకు ప్రార్థించండి

**రాంపూర్:** కరోనా పరిస్థితిలో స్టూడెంట్స్ మరియు గ్రాడ్యుయేట్ల కాపుదల కొరకు స్తుతించండి

ఇంటి వద్ద ఉన్న స్టూడెంట్స్ దేవునితో సమయం మంచిగా గడుపుటకు, స్టూడెంట్స్ ఎగ్జామ్స్, అరుణ్ మరియు రాజుల ఇండస్ట్రీ నిమిత్తం ప్రార్థించండి

**తొర్రూరు:** ఇప్పటివరకు దేవుని కాపుదల బట్టి స్తుతించండి

ఇంటి వద్ద ఉన్న స్టూడెంట్స్ దేవునితో సమయం మంచిగా గడుపుటకు, స్టూడెంట్స్ ఎగ్జామ్స్, సిస్టర్ ఉపేంద్ర వివాహం గురించి ప్రార్థించండి

**నరసంపేట:** లాక్ డౌన్ లో దేవుని కాపుదల బట్టి స్తుతించండి

ఇంటి వద్ద ఉన్న స్టూడెంట్స్ దేవునితో సమయం మంచిగా గడుపుటకు, స్టూడెంట్స్ ఎగ్జామ్స్, బ్రదర్ సునీల్ వివాహం, రానున్న సంవత్సరంలో ప్రోగ్రామ్స్ నిమిత్తం ప్రార్థించండి

**మహబూబాబాద్:** డిఎఫ్‌డి ప్రోగ్రామ్స్, రైటర్స్ వర్క్ షాప్‌కు హాజరు అయిన గ్రాడ్యుయేట్స్, క్రమంగా జరుగుచున్న బైబిల్ స్టడీస్ బట్టి స్తుతించండి

సిఎంటిసికి హాజరగుచున్న స్టూడెంట్స్ చందు, మౌనిక, రాము, నాగార్జున, అభిషేక్, గ్లోరి కొరకు, స్టూడెంట్స్ మరియు గ్రాడ్యుయేట్ల కెరీర్ నిమిత్తం ప్రార్థించండి

**వెస్ట్ తెలంగాణ**

రీజనల్ కో–ఆర్డినేటర్: సహో. ఆర్. వినయ్ కుమార్

డిస్ట్రిక్ట్ కో–ఆర్డినేటర్స్: నిజామాబాద్ – సహో. జి. మహారాజ్

మెదక్ – సహో. పి. నరేంద్ర

స్టాఫ్: కామారెడ్డి – సహో. కె. రవికుమార్

సంగారెడ్డి – సహో. సి. హెచ్. ప్రభాకర్

స్టాఫ్‌కో–ఆర్డినేటర్ –సహో. డి. సుధాకర్

**కామారెడ్డి:** సెమిస్టర్‌లో వచ్చిన మంచి ఫలితాల కొరకు, ఆన్‌లైన్‌లో క్రమంగా జరుగుచున్న బిబియస్, బ్రదర్ కామేష్ మరియు బ్రదర్ రాందాస్‌లకు ఐఎఫ్‌బిలో వచ్చిన జాబ్స్ బట్టి స్తుతించండి

అప్ కమింగ్ సెమిస్టర్ ఎగ్జామ్స్, అవుట్ గోయింగ్ స్టూడెంట్స్ ఎంట్రెన్స్ ఎగ్జామ్స్, నూతన ఇయు కమిటీ, స్టూడెంట్స్ ఆత్మీయ ఎదుగుదల కొరకు ప్రార్థించండి

**సిద్ధిపేట:** క్రమంగా జరుగుచున్న బిబియస్, ఎల్.టి క్యాంప్ మరియు ఫ్యామిలీ కాన్ఫరెన్స్‌కు హాజరైన వారిని బట్టి స్తుతించండి

డిగ్రీ మరియు పిజి స్టూడెంట్స్ ఎగ్జామ్స్, సిఎంటిసి కి హాజరగు స్టూడెంట్స్ కొరకు ప్రార్థించండి

## సౌత్ తెలంగాణ

రీజనల్ కో-ఆర్డినేటర్: సహో. వెంకన్న

డిస్ట్రిక్ట్ కో-ఆర్డినేటర్స్: నల్గొండ - సహో. సి.హెచ్. రాబర్ట్

మహబూబ్‌నగర్ - సహో. వెంకస్వామి

స్టాఫ్: మహబూబ్‌నగర్ - సహో. ఓబులేసు

నల్గొండ - సహో. యన్. శ్రీనివాస్

గ్రాడ్యుయేట్ హెల్పర్: -సహో. జి. దేవేందర్, గద్వాల్

**జడ్చర్ల:** అందరి ఆత్మీయ ఎదుగుదల, కాపుదల నిమిత్తం, స్టూడెంట్స్ ఎగ్జామ్స్, రిజల్ట్స్, నూతన కమిటీ, సింగిల్ గ్రాడ్యుయేట్స్ జాబ్స్ మరియు వివాహం, సిస్టర్ దెబోర తల్లి గారికి మరియు సోదరుని మానసిక ఆరోగ్యం కొరకు ప్రార్థించండి

**కోదాడ:** ఎల్.టి క్యాంప్‌కు హాజరైన స్టూడెంట్స్, సిస్టర్ మహిమ సుఖప్రసవం బట్టి స్తుతించండి

బ్రదర్ కొండలరావ్ మరియు హేమలతకు పర్మనెంట్ జాబ్స్ కొరకు, ఆత్మీయంగా ఆర్థికంగా ఎదుగుదల, బిడ్డ యొక్క ఆరోగ్యం, సిస్టర్ మహిమ బ్రదర్ రాజుల బేబి గ్రోత్, సిస్టర్ మహిమ ఆరోగ్యం, బ్రదర్ సంజీవరావ్ సిస్టర్ త్రివేణిల చిల్డ్రన్ మరియు జాబ్స్, సిస్టర్ రాధారాణి సుఖప్రసవం, నూతన కమిటీ, ఇయర్ ప్లాన్, బ్రదర్ జోసఫ్, సిస్టర్ శైలజ సిస్టర్ పావనిల వివాహం మరియు బ్రదర్ ప్రవీణ్ సివిల్స్ ప్రిపరేషన్ నిమిత్తం ప్రార్థించండి

## నార్త్ తెలంగాణ

రీజనల్ కో-ఆర్డినేటర్: సహో. కె. శ్రీనివాస్

డిస్ట్రిక్ట్ కో-ఆర్డినేటర్స్: అదిలాబాద్ - సహో.లూథర్ కింగ్

కరీంనగర్ - సహో. డి. రాము

స్టాఫ్: కరీంనగర్ - సహో. ఎన్. మోహన్

**కరీంనగర్:** లాక్‌డౌన్‌లో దేవుని కాపుదల బట్టి స్తుతించండి

అందరి ఆరోగ్యం, సిస్టర్ ప్రమీల బ్రదర్ ప్రవీణ్, బ్రదర్ రమేష్ అన్న యొక్క ఆంటీ ఆరోగ్యం, గర్ల్స్ మినిస్ట్రీ, ఇజియఫ్ సభ్యుల ఆత్మీయ ఎదుగుదల నిమిత్తం ప్రార్థించండి

**కాటారం:** ఇప్పటివరకు దేవుని కాపుదల బట్టి స్తుతించండి

సిస్టర్ యశోద ఆరోగ్యం, బ్రదర్ మధు సిస్టర్ ఇందు ఒకే స్థలంలో స్థిరపడులాగున, సిస్టర్ జ్యోతికి స్టడీస్ లేదా జాబ్ విషయమై గైడెన్స్ కొరకు, లోకల్ బైబిల్ స్టడీస్ స్టార్ట్ అగునట్లు, బ్రదర్ నూతన గృహం కొరకు, సిస్టర్ సంధ్య తల్లిదండ్రుల రక్షణ, సింగిల్ గ్రాడ్యుయేట్ల సెటిల్మెంట్, గ్రాడ్యుయేట్స్ చిల్డ్రన్ స్టడీస్ మరియు ఆరోగ్యం నిమిత్తం ప్రార్థించండి

## సెంట్రల్ తెలంగాణ

రీజనల్ కో-ఆర్డినేటర్: సహో. బి. దేవరాజ్

డిస్ట్రిక్ట్ కో-ఆర్డినేటర్స్: హైదరాబాద్ - సహో. వై సత్యవేలు

రంగారెడ్డి - సహో. సి. శ్రీకాంత్

స్టాఫ్: హైదరాబాద్ - సహో. కె. గాబ్రియేల్

రంగారెడ్డి - సహో. జి. సందీప్

స్టాఫ్ కో-ఆర్డినేటర్స్: వికారాబాద్ - సహో. సి హెచ్ నాగరాజు

హైదరాబాద్ - సహో. రాజ్ కుమార్

గ్రాడ్యుయేట్ హెల్పర్స్: రంగారెడ్డి

సహో. బి. రామకృష్ణ, హైదరాబాద్

**కొంపల్లి:** ఎల్.టి క్యాంప్ హాజరైన స్టూడెంట్స్, నూతన ఇజియఫ్ కమిటీ, బ్రదర్ తిలక్ ఎగ్జామ్ రిజల్ట్, సిఎంటిసి-3కి హాజరవుతున్న విద్యార్థులు, ఓటి మరియు ఎన్‌టికు హాజరైన వారిని బట్టి స్తుతించండి

బాక్ పెయిన్‌తో బాధపడుతున్న సిస్టర్ యాని, బ్రదర్ డేవిడ్ సురేష్ తండ్రి గారి ఆరోగ్యం, కొంపల్లి, దూలపల్లి, దేవరాజ్యంజాల్ మరియు మేడ్చల్‌లో జరుగుచున్న బిబియస్ సెల్స్, బ్రదర్ సిద్దార్థ సోదరి శాంతి స్టడీస్, స్టూడెంట్స్ ఎగ్జామ్స్, కొంపల్లి జోన్‌లో గర్ల్స్ మినిస్ట్రీ ఆన్‌లైన్ ఇజియఫ్, క్రొత్త కమిటీ కొరకు ప్రార్థించండి

**కూకట్ పల్లి:** ఎల్.టి క్యాంప్, క్రమంగా జరుగుచున్న బిబియస్ బట్టి స్తుతించండి

సింగిల్ గ్రాడ్యుయేట్స్ జాబ్స్ మరియు వివాహం, న్యూ అకడమిక్ ఇయర్ లో కమిటీ, సిస్టర్ గ్రేస్ తల్లి గారి ఆరోగ్యం నిమిత్తం, ఇబియస్‌లు స్టార్ట్ అగునట్లు ప్రార్థించండి

**సైనికపురి:** డి.టి క్యాంప్, ఎల్.టి కాంప్ హాజరైన స్టూడెంట్స్, జోన్‌లో జరుగుచున్న చెయిన్ ప్రేయర్స్ బట్టి స్తుతించండి

**షాద్ నగర్:** క్రమంగా జరుగుచున్న బైబిల్ స్టడీస్, ఇజియఫ్ బట్టి స్తుతించండి

ఎస్ సి మరియు బిసి హాస్టల్స్, రానున్న అకడమిక్ ఇయర్‌లో పరిచర్య కొరకు ప్రార్థించండి

**ఘట్‌కేసర్:** దేవుని కాపుదల, క్రమంగా జరుగుచున్న బైబిల్ స్టడీస్ బట్టి స్తుతించండి

స్టూడెంట్స్ ఆత్మీయ ఎదుగుదల, దేవునికి మహిమ కరంగా

బైబిల్ స్టడీస్ కొనసాగునట్లు, గ్రాడ్యుయేట్లు ఆరోగ్యకరమైన సంబంధాలు కలిగి పరిచర్యలో ఇన్వాల్వ్ అగునట్లు ప్రార్థించండి

**ఓయు:** బ్రదర్ ప్రశాంత్ తల్లిదండ్రులు మరియు సోదరి కుటుంబ రక్షణ, ఆత్మీయ ఎదుగుదల మరియు వివాహం, బ్రదర్ పీటర్ యొక్క సోదరులు రూబెన్, నెల్సన్ కొరకు, తన తల్లిగారిని కోల్పోయిన సిస్టర్ నీలిమ ఆరోగ్యం మరియు ఓదార్పు నిమిత్తం, బ్రదర్ దేవరాజ్ చిల్డ్రన్ స్టడీస్, బ్రదర్ సత్య కుమార్ కుమార్తె సివిల్స్ ప్రిపరేషన్, బ్రదర్ జాన్సన్ ఫ్యామిలీ మరియు సోదరుడు డేవిడ్, బావలు (నరసింహ, రవి) కుటుంబాల రక్షణ, బ్రదర్ సజ్జన్ చిల్డ్రన్ ఆరోగ్యం మరియు కాపుదల, స్టూడెంట్స్ సిస్టర్స్ సుజాత, అంజలి, స్పందన కుటుంబ ఆరోగ్యం, రక్షణ, స్టడీస్ కొరకు, బ్రదర్స్ బర్నబాస్, నరేష్ (ఎమ్మెస్సీ), నకేష్ (జర్నలిజం), నకేష్ (సీనియర్), నిఖిల్ జాషువాల కుటుంబాల ఆరోగ్యం, రక్షణ, కెరీర్, జాబ్ మరియు వివాహం గురించి ప్రార్థించండి

**బిహెచ్ఇఎల్:** స్టూడెంట్స్ కొరకు జరుగుచున్న ఆన్‌లైన్ బైబిల్ స్టడీస్, ఇజియఫ్ బైబిల్ స్టడీస్, ఆన్‌లైన్ ప్రేయర్స్, దేవుని కాపుదల బట్టి స్తుతించండి

బైబిల్ స్టడీస్ కొనసాగునట్లు, ఎగ్జామ్స్‌కు సిద్ధపడుచున్న స్టూడెంట్స్, స్టూడెంట్స్ మరియు గ్రాడ్యుయేట్ల మధ్య మంచి అవగాహన ఉండునట్లు, సిస్టర్ అనిత మరియు సిస్టర్ విజయ సుఖప్రసవం, భవిష్యత్తు పరిచర్య నిమిత్తం ప్రార్థించండి

..................................

## మే'20 పజిల్ - యూదా (1 అధ్యాయము)

**జవాబులు మరియు రెఫరెన్సులు:**

**అడ్డం:**

1. అపవాది (1:9)
2. ఆదాము (1:14)
6. నాశనము (1:5)
7. కనికరము సమాధానము ప్రేమ (1:2)
8. ప్రకృతిసంబంధులు (1:19)
9. బిలాము (1:11)

**నిలువు:**

3. ప్రధానత్వము (1:6)
4. వ్యభిచారము (1:7)
5. విశ్వాసము
7. కయీను (1:11)




## NEWS ALERTS

**మొట్టమొదటిసారి ఓ ప్రైవేటు సంస్థ నిర్మించిన అంతరిక్షనౌకలో నాసాకు చెందిన బాబ్ బెహెంకెన్, డో హార్లీ అనే వ్యోమగాములు మానవ సహిత 'క్రూ డ్రాగన్' క్యాప్సూల్‌ను మోసుకెళ్లిన ఫాల్కన్-9 రాకెట్‌తో మే 30న రోదసీలోకి వెళ్లారు.**

**ఐక్యరాజ్య సమితి భద్రతా మండలి (యూఎన్ఎస్‌సీ)లో ఐదు తాత్కాలిక సభ్యదేశాల కోసం జూన్-17న ఎన్నికలు నిర్వహించాలని ఐరాస నిర్ణయించింది. ఆసియా పసిఫిక్ స్థానానికి భారత్ మాత్రమే పోటీలో ఉన్నందున ఎన్నికవడం లాంఛనం కానుంది.**

**భారత స్టార్ ఓపెనర్ రోహిత్‌శర్మ పేరుని బీసీసీఐ ప్రతిష్టాత్మక క్రీడా పురస్కారం 'ఖేల్‌రత్న' అవార్డుకు శనివారం ప్రతిపాదించింది. మరోవైపు భారత అథ్లెటిక్ సమాఖ్య.. జావెలిన్ త్రోయర్ నీరజ్ చోప్రా పేరును ఖేల్‌రత్న పురస్కారానికి ప్రతిపాదించింది.**



# యెహోవాకు కోపము పుట్టించిన నాయకుడు

ఈ రోజు మన ధ్యానాంశం కోరహు జీవిత చరిత్ర (సంఖ్య 16:1-17;13). కోరహు లేవి గోత్రికుడు. దేవుని కొరకు పరిశుద్ధ జనంగా పిలువబడిన వంశం వాడు. కోరహు తన సమూహంలో పేరుపొందిన నాయకుడు. కాని ఇతనిలో ఒక దురాలోచన వచ్చింది. ప్రభు ఇచ్చిన బాధ్యత ఒక సామాన్య లేవి నాయకుడు. అయితే అది అతనికి ఇష్టం లేదు. అందుకే యాజకత్వం కావాలని కోరి మోషే, అహరోనుల మీద అసూయపడి దేవున్ని గౌరవించకుండా ఆయన కట్టడలపట్ల గర్వంగాను, అహంకారంగాను ప్రవర్తించిన తప్పు బోధకుడు కోరహు.

## కోరహు నేపథ్యం

కోరహు లేవి వంశస్థుడు. అనగా లేవికి ముని మనుమడును కహాతుకు మనుమడును ఇస్హారు కుమారుడే కోరహు (సంఖ్య 16:1). కోరహుకు ముగ్గురు కుమారులు. వారి పేర్లు అస్సీరు ఎల్కానా అబీయాసాపు (నిర్గమ 6:24). ఈ కుమారులు కూడా తండ్రి వివాదంలో పాల్గొన్నారు కానీ వారు పశ్చాత్తాపపడి దేవునికి భయపడినప్పుడు దేవుని ఉగ్రతకు వారు పాత్రులు కాలేదు. కాబట్టి వారు చావలేదు (సంఖ్య 26:11). కోరహు వంశపు వారు అనగా లేవి గోత్రికులు యెహోవా ఇంటిలో తాళములు, స్వరమండలములు, సితారాలు వాయించుచు గానము చేయువారు. కోరహు సంతతి వారు కీర్తనల గ్రంథములోని 11 కీర్తనలు వ్రాశారు (కీర్తనలు 42;44-49; 84-85; 87-88). కోరహు పూర్వీకుల నుండి సమూయేలు ప్రవక్త (మొదటి రాజైన సౌలు, దావీదును అభిషేకించిన వ్యక్తి) వచ్చినట్టుగా గమనిస్తాము (1 దిన 6:7-13). కోరహు లేవియుడు. ఎందుకంటే లేవికి మునిమనమడు, మోషే, అహరోనుల పినతండ్రి కొడుకే ఈ కోరహు. కాని కోరహు ప్రవక్త కాదు.

## బలాలు

- ప్రభువే తన కొరకు పరిశుద్ధ జనంగా ఎన్నుకున్న కుటుంబికుడు.
- ఎర్ర సముద్రం పాయలు కాగా దానిని దాటివచ్చిన వారిలో కోరహు ఒకడు.
- యాజక లేవి గోత్రికుడు
- అతని కాలంలో పేరు పొందిన నాయకుడు, ఆస్తిపరుడు.
- ఐగుప్తు అనుభవం నుండి కానానుకు ప్రయాణం చేసినవాడు.

## బలహీనతలు

కోరహు జీవితంలో బలాల కంటే బలహీనతలే ఎక్కువగా మనకు కనబడతాయి. కోరహు ఆత్మ అద్వితీయుడగు దేవుని ప్రణాళికలను వ్యతిరేకించిన ఆత్మ అని చెప్పాలి (సంఖ్య 16:3).

- కోరహు పేరుపొందిన నాయకుడే గాని దేవుని భయం ఏమాత్రం అతనిలో కనబడదు (16:2).

దేవుని ప్రణాళికలకు వ్యతిరేకంగా యోచించుకొని మోషే అహరోనులకు విరోధంగా రూబేను గోత్రికులైన దాతాను, అబీరాములు, ఓనును ఇంకా 250 మందిని పోగుచేసి దేవునిని ఆయాసపరచిన వ్యక్తి (సంఖ్యా 16:1-2). దేవుడిచ్చిన పనితో తృప్తిపడని వ్యక్తి (సంఖ్యా 16:10).

- ఐగుప్తే వీరికి పాలుతేనేలు ప్రవహించే దేశంగా కనబడింది అంటే దేవుని వాగ్దానాలపై నమ్మకంలేదు అని అర్థమవుతుంది (సంఖ్యా 16:13).
- యెహోవాను అలక్ష్యం చేసాడు కోరహు (సంఖ్య 16:30). దేవుని ప్రణాళికలకు విరోధంగా సర్వసమాజమును పోగు చేసాడు (సంఖ్యా 16:19). ఈ ఒక్కడు చేసిన పాపాన్ని బట్టి సర్వసమాజము దేవుని కోపాన్ని చూసారు (16:22). కోరహును అనుసరించిన వారు దేవుని ఉగ్రతకు గురయ్యారు.
- కోరహు విడిచిపెట్టిన మాదిరి ఏమిటంటే తిరుగుబాటు, సణగడం, దేవునికి విరోధంగా లేవడం. తద్వారా 14,700 మంది తెగులు చేత చనిపోయారు (16:49).

## నేర్చుకోవలసిన పాఠాలు

- దేవుని దృష్టిలో ప్రజలంతా ఆయనకు సమానులే అయినా దేవుడు ప్రజల క్షేమం కోసం నాయకులను, ఉపదేశకులను నియమిస్తాడు. దేవుని నూతన నిబంధనలోనూ గమనించగలము (1 కొరింథీ 12:28). కోరహు లేవి గోత్రికుడైనప్పటికీ అతడు యాజకుడు కాదు. ఆయనకు వేరే బాధ్యతలను ప్రభు ఇచ్చాడు.
- దేవుడు మనకు నియమించిన సేవా భారాన్ని నిరాకరించడం దేవునికి విరోధమైన పాపం. ఉన్నత పదవులను, ఖ్యాతిని ఆశించడం, మరొకరి బాధ్యతను, అధికారాలు మనకు కావాలనడం తిరుగుబాటు వంటిది. కోరహు చేసిన తిరుగుబాటు మోషే, అహరోనులకు వ్యతిరేకంగా మాత్రమే కాక దేవాది దేవునికి విరోధంగా పాపం చేసాడు (సంఖ్యా 16:6-11).
- తన సంఘంలో దేవుడు మనకు ఏ స్థానం ఇచ్చాడో దాన్ని అంగీకరించడం నేర్చుకోవాలి. కొట్లాటలు, పదవుల కోసం, పేరు ప్రతిష్టల కోసం ప్రాకులాడడం ఇవి క్రీస్తు ప్రభు నేర్పిన మార్గం కాదు (కీర్తన 75:6-7). మనల్ని ఏ స్థానంలో ఉంచాడో ఆ స్థానంలో నమ్మకంగా ఆసక్తితో పని చేయడం ప్రాముఖ్యం (ఉదా: సేవా నాయకత్వం). మనుష్యకుమారుడు పరిచర్య చేయడానికే గాని పరిచారం చేయించుకొనుటకు రాలేదు. ప్రభువే మన మాదిరిగా ఉండాలి (మత్త 20:28).

## ముగింపు

కోరహు లేవి వంశస్థుడు. ప్రభు చేసిన ఎన్నో గొప్ప కార్యాలు చూసాడు కాని ఆయన జీవితం ప్రభు కోరిన మంచి నాయకుడిగా లేదు. ఆయనను అనుసరించిన 250 మంది దేవుని కోపాగ్నికి చనిపోవడం ఇశ్రాయేలు ప్రజలలో కలవరం పుట్టించింది. కాబట్టి దేవుడు, తరువాత అధ్యాయాలలో యాజకులు, లేవి గోత్రికులు వారి పనుల గురించి మరొకసారి స్పష్టం చేసాడు. ఇలా చేయడం వల్ల ఇశ్రాయేలు ప్రజల మీదకి దేవుని కోపాగ్ని ఇకపై రాకుండా ఉండాలని దేవుని ఉద్దేశం (సంఖ్యా 18:5). దేవుడు ఎన్నుకున్న ప్రజల వల్ల ఆయన నియమించిన రీతిలోనే ఆయన పని జరగాలి. అధికారం, స్థానము, స్వార్థపూరిత ఆశయాల కొరకు కాక దేవుడిచ్చిన స్థానాన్ని లేదా బాధ్యతను సంతోషంగా నిర్వహించాలి.

- సహోదరి జ్యోతి రాజేష్
స్టాఫ్, వరంగల్





కథానిక

# వర్క్ ఫ్రమ్ హోం వర్డ్ ఫ్రమ్ గాడ్

రే! చిన్నా మీ ఆఫీస్ ఫోన్ ...అరిచింది అమ్మ. బాత్రూంలో గడ్డం గీసుకుంటున్న నేను ఆ మాటకి చెంప గీసుకున్న బాధతో పరిగెత్తుకుంటూ వచ్చి ఫోన్ తీసుకున్నా. 9 గంటలకు జూమ్‌లో స్టాఫ్ మీట్ ఉందని తెలపడంతో ఫోన్ పెట్టేసి పరిగెత్తా. అప్పుడు టైం 8:55.

ఐదు నిమిషాల్లో రడీ అయ్యి ల్యాప్‌టాప్ ఆన్‌చేసి కూర్చున్న క్రాఫ్ సర్దుకుంటూ. అమ్మ చేసిన ఇడ్లీలను తినకుండా కూర్చున్నందుకు అమ్మ గొణుక్కుంటూ వెళ్ళిపోయింది. 9 గంటలకు స్టార్ట్ అయిన మీటింగ్ దాదాపు ఒంటిగంట వరకు సాగింది. మధ్యలో అమ్మ ఇడ్లీ తినమని చాలాసార్లు సైగలు చేసింది. వీడియో ఆఫ్ చేసి తిందామని ప్రయత్నించిన కుదరలేదు. కొత్త ప్రాజెక్ట్ గురించి వివరిస్తున్నాడు బాస్. ఆకలి చంపేస్తుంది ఒకవైపు.... సాయంత్రం ఐదు గంటల లోపు ఇచ్చిన పని పూర్తి చేయమని టాస్క్ ఇచ్చాడు. ఆఫీస్ పనిలో పడి లంచ్ చేయడం కూడా మర్చిపోతానని గిన్నెలో అన్నం కూర కలిపి స్పూను పెట్టి తినమని చెప్పి వెళ్ళింది. ఆదరాబాదర రెండు స్పూన్లు నోట్లో కుక్కుకొని పని ప్రారంభించా... అంతే నెట్వర్క్ స్లో... అర్థం కాక తల గోక్కుంటూ తిరిగి చూస్తే... తమ్ముడికి ఆన్‌లైన్ క్లాస్ స్టార్ట్ అయినట్టుంది టాబ్ తీసుకుని కూర్చున్నాడు. చేసేది ఏమీ లేక మిగిలిన అన్నాన్ని గబగబా తిని వర్క్ మళ్లీ స్టార్ట్ చేయబోతుంటే...సెల్ మోగింది. రవి అన్న చేశాడు. ఈ రోజు సాయంత్రం 6 గంటలకు నేను తీసుకోవాల్సిన బైబిల్ స్టడీని గుర్తుచేశాడు రవి అన్న. గుండెల్లో రాయి పడ్డట్లు ఫీలయ్యాను...ఈ మధ్య క్రమంగా క్వయిట్ టైం కూడా చేసుకోవడం లేదు. ఈ రోజయితే బైబిల్ కూడా చదవలేదు. బైబిల్ స్టడీ గురించి ఆలోచిస్తూ కూర్చున్నా. ఇప్పటికే రెండు సార్లు 'నో' చెప్పా! ఇక ఇప్పుడు చివరి క్షణంలో 'నో' అని చెప్పలేను, చెప్పకూడదు కూడా. ఏం చేయాలి? నేను తీసుకున్న బైబిల్ స్టడీస్‌లో ఏదైనా పాతది తీసుకుంటే పోలా... ఒకవేళ వీళ్ళకి ఇదే టాపిక్ తీసుకున్నానా? ఏం చెప్పాలి! ఏం చేయాలి! ఈ లాక్‌డౌన్ పీరియడ్ నాకు ఎందుకో అస్తవ్యస్తంగా ఉన్నట్టుంది. నా దినచర్య ఏమంత బాగోలేదు. సరిగ్గా బైబిల్ చదవడం ప్రార్థన చేసుకోవడం కుదరట్లేదు. ఆఫీస్ పనుల్లో ఉన్నప్పుడు క్వయిట్ టైం చేసుకోవడం లేదని గుర్తొస్తుంది. బైబిల్ చదువుతున్నప్పుడు ఆఫీస్ పనులు గుర్తుకొస్తున్నాయి. పని అవ్వకపోతే చిందులు తొక్కే బాస్ గుర్తొస్తాడు. నాన్న కూడా చాలాసార్లు తిట్టాడు, ఆఫీస్‌కి వెళ్తున్నప్పుడే నువ్వు క్రమశిక్షణ కలిగి ఉండేవాడివి, ఇప్పుడు ప్రేయర్ లైఫ్, క్రమశిక్షణ తక్కువయిందని.

నాన్న తిట్టినందుకు కాదు నేను అలా ఉన్నందుకు చాలా బాధ కలిగింది. కుర్చీలో వెనక్కి వాలి కళ్ళు మూసుకుని ఆలోచిస్తున్నా నా ఆలోచనలకు భంగం కలిగిస్తూ సెల్ మళ్లీ మోగింది. ఉలిక్కిపడి ఫోన్ అందుకున్న. కొలీగ్ తను చేస్తున్న పనిలో ఏదో సందేహం వస్తే చేశాడు. అప్పటికి కూడా గుర్తుకు రాలేదు బాస్ ఇచ్చిన పని అసలు ప్రారంభించలేదని. నన్ను నేను సర్దుకొని పని ప్రారంభించబోతే నెట్వర్క్ కనెక్ట్ అవ్వలేదు. అసలు ఇంతవరకూ పని ప్రారంభం చేయలేదని నాన్న నా వైపు కోపంగా చూసి మళ్లీ పుస్తకం చదవడంలో నిమగ్నమయ్యాడు. గడియారం 4:00 గంటలు చూపిస్తుంది. వణుకుతున్న చేతులతో ల్యాప్ టాప్ ఆన్ చేయబోతుండగా ల్యాప్ టాప్ పక్కనే

ఉన్న బైబిల్, బైబిల్ స్టడీని గుర్తు చేసింది. హృదయంలో ఒకలాంటి ఒత్తిడి. దీంతో రెండు చేతులతో తలను పట్టుకుని కూర్చున్న టెన్షన్‌తో. అమ్మ, తలమీద పెట్టుకున్న రెండు చేతులను క్రిందకి తీస్తూ నవ్వుతూ టీ కప్ అందించింది. టీ తాగుతూ బాసుకు ఏమి చెప్పాలో, బైబిల్ స్టడీ ఏమి తీసుకోవాలో నిర్ణయించుకున్న. అయినా నా హృదయంలో గందరగోళం... నెట్వర్క్ లేదని అందుకే పని పూర్తి కాలేదని రేపటికి పూర్తి చేస్తానని అబద్దాన్ని అందంగా చెప్పిన కూడా బాస్ ఎప్పటిలాగే రెండు చివాట్లేసి ఒప్పుకొన్నాడు.

ఆరు గంటలకు బైబిల్ స్టడీ యాంత్రికంగా తీసుకున్నా. వాళ్లకే మాత్రం అర్థమయిందో కానీ నా మనసంతా బాధగా ఉంది. "వర్క్ ఫ్రమ్ హెూం" అన్న మాటే గానీ టైం దొరకడం లేదు. వీళ్ళని ఇంట్లో కూర్చోబెట్టి జీతాలివ్వడం ఎందుకు? అని వేళకాని వేళల్లో మీటింగులని మెసేజ్‌లు పెట్టడం... మెసేజ్ చూసుకోవడం ఒకవేళ మిస్ అయ్యి...మీటింగ్‌కు హాజరు కాకపోతే చివాట్లు... మెమోలు.

ఈ 'లాక్‌డౌన్' లో 'నీల్ డౌను' చేయక ఎన్నాళ్ళయిందో? మనసారా బైబిల్ చదివి ఎంత కాలమయ్యిందో? సాయంత్రం దొరికే ఆ కొద్ది టైం 'జూమ్' బైబిల్ స్టడీలని, చర్చి మీటింగ్‌లని ఇ-క్యాంపులని దేవుడితో గడిపే ఆ ప్రశస్తమైన సమయం కరువైంది.

ఇలా ఆలోచిస్తూ పడుకున్నా... దేవుని మెల్లనైనా కంఠస్వరం విని ఎన్నాళ్ళయిందో అనిపించింది. తెలియని ఒత్తిడి నా మీద చెలాయిస్తున్నట్లు అన్పించింది. శాంతి శాతం నాలో తక్కువైనట్లు ఫీలయ్యాను. చాలా రోజుల కిందట ఒక స్నేహితుడు ఇచ్చిన పుస్తకం గుర్తొచ్చింది. దాని పేరు 'నిజమైన శాంతి'. దాంట్లో చదివిన విషయాలు ఒక్కొక్కటి గుర్తొస్తున్నాయి. దాంట్లో ఎన్నో గొప్ప విషయాలు న్నాయి. వాటిలోని ఒక విషయం పదే పదే గుర్తొస్తుంది. నాలోపల ఎక్కడో దేవుని స్వరం ఉండి ఆ స్వరం నేను వినాలని ఉంది, కోరుకుంటుంది. అయితే నాలోని రణగొణ ధ్వనులు ఆ స్వరం వినబడ కుండా చేస్తున్నాయి. ఆ స్వరం వినడం తేలికే కదా! అని నాలోని రోదనంతటినీ తగ్గిద్దామని ప్రయత్నం చేశాను. వెంటనే కొన్ని వేల గొంతులు, శబ్దాలు నా చెవిన వినబడ్డాయి. అవి నాలో నుండే బయలు దేరాయి. ఆ శబ్దాలు కొన్ని నా స్వరాలే... కొన్ని ప్రశ్నలు... కొన్ని నా ప్రార్థనలు... మరికొన్ని శోధకుడి సలహాలు... ఈ లోకపు శబ్దాలు... పెడబొబ్బలు అన్ని వైపుల నుండి నన్ను నెట్టుకుంటూ, తోసుకుంటూ గోలపెడుతూ గజిబిజిగా నన్ను నిలువ కుండా చేసినాయి. కొన్ని స్వరాలకు, కొన్ని ప్రశ్నలకు నేను నిలిచి సమాధానం చెప్పలేనేమో అన్పించింది. అయితే దేవుడన్నాడు "ఊరకుండు... నేనే దేవున్ని అని తెలుసుకో". అయినా ఇంకా నా పీడ తొలగలేదు. రేపటి గురించి ఆందోళన... రేపేమి చేయాలి? చేయగలనా? అనే భయాలు... మళ్లీ దేవుడు ఉన్నాడు నిశ్శబ్దంగా ఉండు అని... అది విన్న తర్వాత విధేయత చూపించడం మొదలుపెట్టా. బయటి రణగొణ ధ్వనులు శబ్దాలు లోపలికి వెళ్లకుండా చెవులు మూసుకున్న కొద్ది కాలానికి శబ్దాలన్నీ సద్దుమణిగాయి లేదా శబ్దాలు వినడం నేనే మానేశాను. అప్పుడు ఎక్కడో నా గుండె లోతుల్లో నుండి మెల్లని ఒక స్వరం వినిపించ సాగింది. అది అంతులేని మృదుత్వం కలిగి వినడానికి హాయిగా ఉంది. అది నా జ్ఞానం... నా ప్రార్థన అయింది. ఆ స్వరం వినడం మొదలు పెట్టినప్పటి నుండి అంత తీవ్రంగా ఆలోచించవలసిన అవసరం, గట్టిగా ప్రార్థించవలసిన అవసరం కనిపించలేదు. పరిశుద్ధాత్మ దేవుడిదైనా ఆ మెల్లని స్వరమే దేవుని ప్రార్థన. నా ప్రశ్నలన్నిటికీ ఆ స్వరమే జవాబు. ఆ స్వరమే జ్ఞానానికి ఆధారం. మరణం గెలిచి తిరిగి లేచిన మన ప్రభువు తన ఆత్మను మనలో నింపే పద్ధతిదే. రాత్రంతా మంచును కడుపునిండా చల్లగా తాగిన పువ్వు ఉదయాన్నే వికసించి సువాసనలు ఎలా వెదజల్లుతుందో అలా ఆయన కొరకు పరిమళ సువాసనలు వెదజల్లాలని ఆయన ఆశ.

ఇలా ఒక్కొక్కటి గుర్తొస్తూ ఉంటే మంచును కడుపారా త్రాగిన పువ్వు కంటే... దేవుని చల్లని స్వరంతో మనసు కుదుట పడింది. లెక్కించలేని స్తోత్రముల్...దేవా ఎల్లప్పుడూ నే పాడెదన్ అంటూ పాడటం మొదలు పెట్టింది. పడుకున్న నేను అప్రయత్నంగానే లేచి మోకాళ్లని స్తుతించడం మొదలుపెట్టాను. కిటికీ నుండి వచ్చిన చల్లటి గాలి తిమ్మెర మృదువుగా నన్ను స్పర్శించింది.

– సహోదరి శ్యామలా కృపారావు,
ఎ.జి. జోన్.



# సార్వత్రిక సంఘము

### క్రీస్తు శరీరమనే ఒక పరిశుద్ధ సార్వత్రిక సంఘములునకు నిజమైన విశ్వాసులందరూ చెందియుంటారు

సంఘము ప్రపంచములో అతి పెద్ద కుటుంబము. మరి ఏ ఇతర సంస్థకు ఇవ్వబడని 'పరిశుద్ధమైనది' అను ప్రత్యేకమైన బిరుదు సంఘమునకు ఇవ్వబడినది. లోకములోనికి అనేక గొప్ప వ్యవస్థలు వచ్చాయి, కనుమరుగైపోయాయి. కాని యేసు క్రీస్తు సంఘము నిలిచియున్నది. అది ఎన్నటికీ విఫలము కానేరదు.

**నిర్వచనము:** సంఘము యొక్క స్వభావమును బట్టి నిర్వచనమును మనము గ్రహించాలి.

- సంఘము అనగా క్రీస్తులో తమ దేవుని కలిగియున్న విశ్వాసుల సమూహము.
- క్రీస్తులో తమ రక్షణ కొరకు దేవుని యందు విశ్వాసముంచిన ప్రజలు.
- దేవుని యొక్క ఆత్మీయతను వ్యక్తపరచే నూతన పరచబడిన విశ్వాసుల సహవాసమే సంఘము.
- సంఘము ఒక సామాజిక వ్యవస్థ కాదు. పూర్తిగా దైవికముగా దేవుడు స్థిరపరచిన వ్యవస్థ. దాని యొక్క స్వభావమును అది చేసే పనులను బట్టి గాక వాక్యానుసారముగా అర్థము చేసుకోవాలి.
- బయటకు పిలవబడిన వారి సమూహము, లోకములో నుండి దేవుని చేత ప్రత్యేకింపబడిన వారు, దేవుని ప్రజలు, ఏర్పరచబడిన వారు, పరిశుద్ధ జనము, దేవుని సొత్తైన ప్రజలు (1 పేతురు 2:9).

**ఆరంభము:** "..సంఘము దాని మూలాలను ఏదేను వనము నుండి కలిగియున్నది. ఆదాము, హవ్వలు తమ సృష్టికర్తను నేరుగా ఆరాధించారు, దైవ సన్నిధిని అనుభవించారు" అని ఆర్.సి.స్ప్రౌల్ ప్రస్తావించారు. సంఘము క్రొత్త నిబంధనలో ప్రారంభమైనది కాదు కాని పాత నిబంధన కాలపు కొనసాగింపు. క్రొత్త నిబంధనలో క్రీస్తులో తమ రక్షణ కొరకు దేవుని యందు విశ్వాసముంచిన ప్రజలను సంఘము అని అన్నట్లే, క్రీస్తు వాగ్దానము కొరకు ఎదురు చూచిన పాత నిబంధన కాలపు పరిశుద్ధులను కూడా సంఘము అని అనాలి.

## పాత నిబంధనలో సంఘముతో దేవునికి గల సంబంధము

**దేవుని చేత ప్రత్యేకముగా సృష్టింపబడిన వారు:** అప్పటికే ఉనికిలో ఉన్న ఒక ప్రజను దేవుడు ఎన్నుకోవడము కాదు కాని, దేవుడు తానే స్వయముగా ఒక ప్రజను అబ్రహాము ద్వారా సృష్టించుకొని వారిని తన వారినిగా చేసుకొన్నాడు. వారిని తన బిడ్డలుగా చేసుకొనియున్నాడు. వారు దేవునికి సంబంధించిన వారు, దేవుడు వారికి సంబంధించిన వాడు (లేవీ 26:11-12, యిర్మీయా 24:7). దేవుడు వారిని ఏర్పరచుకొని వారి ద్వారా లోకమునకు తనను తాను బయలు పరచుకోవాలని దేవుని ఉద్దేశము. తద్వారా, తన ప్రజలు కాని వారిని కూడా తన ప్రజలుగా దేవుడు అంగీకరించాడు (హోషేయ 1:9-10).

**దేవుని చేత ప్రత్యేకముగా విమోచింపబడిన వారు:** వారు ఎర్ర సముద్రమును దాటిన తరువాత మోషే వారిని గూర్చి నిర్గమ 15:13,16 లో దాసత్వము మరియు చెఱ నుండి దేవుడు తన బాహు బలము చేత వారిని విమోచించాడని ఎలుగెత్తి దేవుని స్తుతిస్తాడు.

**దేవుని ప్రత్యక్షతను గ్రహించిన వారు:** నిగూఢమైన దేవుని వ్యక్తిత్వమును దేవుడు మొదటిగా తన ప్రజలైన సంఘముకు ప్రత్యక్ష పరచుకున్నాడు, వారితో మాట్లాడాడు, తన వాక్యమును వారికి తెలియజేసాడు.

**దేవుని ప్రసన్నతను అనుభవించిన వారు:** దేవుడు వారి మధ్య నివసించడానికి ఇష్టపడ్డాడు, వారితో సహవాసము చేసాడు, ప్రయాణము చేసాడు (నిర్గ 40:1). సొలొమోను చేత నిర్మితమైన ఆలయములో తన ప్రసన్నతను దేవుడు నిలిపియుంచాడు (1 రాజులు 8:10-11). అయితే తన ప్రజల అవిధేయతను సహింప లేనివాడై దేవుడు తన ప్రసన్నతను మందిరము నుండి తొలగించాడు కాని తన ప్రజల నుండి తన ప్రసన్నతను దూరము చేయలేదు. ఆయన వారు చెఱలో ఉంటే అక్కడ కూడా ఉన్నాడు. వారితో ప్రవక్తల ద్వారా మాట్లాడాడు.

**దేవుని ప్రభావమును చూచిన వారు:** ఆయనే వారికి కాపరిగా ఉండి, సంఘము పక్షముగా అనేక అద్భుతములను చేసాడు. ఎర్ర సముద్రమును చీల్చినప్పుడు దేవుడు తన ప్రభావమును చూపాడు. యొర్దాను నదిని చీల్చినప్పుడు ఆయనే వారికి ముందుగా నదిలో ప్రయాణము చేసాడు (యెహో 3:13-14). సంఘమును కాపాడుటకై ప్రసిద్ధి చెందిన రాజులను సయితము త్రోసి వేశాడు, హతము చేశాడు (కీర్తన 136:18).

## క్రీస్తుకు సంఘమునకు గల సంబంధము

**సంఘమునకు శిరస్సు:** ఎఫెసీ 1:22, 4:15, 5:23 - సంఘము శరీరము కాగా, క్రీస్తు దానికి శిరస్సు. ప్రధానత్వము, ఉన్నతత్వము కలిగిన ముఖ్యమైన వాడు.

**క్రీస్తే మూలరాయి:** యేసు తానే స్వయముగా అనేకులను ఆకర్షించాడు. నూతనమైన రీతిలో లోకస్థులు, అధికారులు, ధర్మశాస్త్రోపదేశకులు ఇలా అనేకులు క్రీస్తునందు

విశ్వాసముంచి సంఘములో సభ్యులైనారు. అపోస్తులులు మరియు ప్రవక్తలే నిజమైన పునాది, మిగిలిన సంఘము వ్యక్తులైన రాళ్లతో నిర్మించబడియున్నది (ఎఫెసీ 2:20-22, 1 పేతురు 2:5). ఆత్మ మూలముగా దేవునికి నివాస స్థలమై యుండుటకు కట్టబడుచున్నారు. క్రీస్తులో ఉన్న ప్రతి విశ్వాసి దేవుని సంఘము యొక్క నిర్మాణపు రాయియైయున్నాడు. ముఖ్యముగా రాయి, పునాది మరియు నిర్మాణము అని వాక్యము ఒక కట్టడము గురించి మాట్లాడుతున్నట్లు ఉన్నా అది అలంకారప్రాయముగా వ్రాయబడినదని అర్థము. సంఘము ఒక భవనము కాదు, అది విశ్వాసుల సమూహము. ఈ నిర్మాణముకు అవధులు లేవు, ఇంతయని ఊహించుటకు వీలులేదు. అది ఎంతో గొప్పదిగా విస్తరిస్తున్నది.

**మొదటి అపోస్తులుడు:** సంఘమును స్థాపించిన మొదటి అపోస్తులుడు క్రీస్తే. క్రీస్తు లేకుండా ఏ సంఘము నిర్మించబడలేదు (హెబ్రీ 3:1).

**సంఘమును నిర్మిస్తున్న నిజ నాయకుడు:** మత్తయి16:18, ప్రభువు రక్షణ పొందుచున్న వారిని అనుదినము సంఘముతో చేర్చుచుండెను. ఆయన నామమున రక్షణ మరియు స్వస్థతను అనుగ్రహిస్తున్నాడు (అపొ.కా 2:47). ఆది అపోస్తులుల ప్రార్థన విని సువార్త ప్రకటనకై వారిని ధైర్యపరిచాడు (అపొ.కా 4:12). తన సేవకై సౌలును ఏర్పరచాడు (అపొ.కా 9:1-9). ఇప్పటికీ సంఘము కొరకై విజ్ఞాపన చేస్తున్నాడు. సంఘము (శరీరము) కు శిరస్సుగా ఉన్నాడు. ఎఫెసీ1:20-23, సంఘమును ప్రేమించి నిర్దోష మైనదిగా, దేవుని ఎదుట నిలువ పెట్టాలనే అంతిమ లక్ష్యమును కలిగియున్నాడు. సంఘమును పోషించి సంరక్షించుచున్నాడు (ఎఫెసీ 5:25-29). సంఘము కొరకు పరలోకములో స్థలము సిద్ధపరుస్తున్నాడు, దానిని తీసుకొని పోవుటకు మరలా తిరిగివస్తాడు (యోహాను 14:1-3).

**సంఘమును పరిపాలిస్తున్న ప్రధాన కాపరి:** అందరికంటే పెద్ద కాపరి యేసు క్రీస్తు. ఈ ప్రపంచములో ఉన్న కాపరులు అందరూ ఆయన అధికారము క్రింద పనిచేయాల్సిందే (1 పేతురు 5:4).

**సంఘముతో పాటు నివసిస్తున్నాడు:** మీతోపాటు సదాకాలము ఉంటానని వాగ్దానము చేసి సంఘముతో కలసి నివాసము చేస్తున్నాడు (మత్తయి 28:18-20).

**వాక్యము సంఘమును నిర్మించడము:** పేతురు మాటలపై సంఘమును కట్టుదునని యేసు వాగ్దానము చేసారు (మత్తయి 16:18; 8:15-17). అదే రీతిలో పేతురు ప్రసంగము చేసినప్పుడు దేవుని వాక్యము మనుష్యులను కదిలించి అనేక మంది సంఘములో చేర్చబడ్డారు. ఇప్పటికీ, జీవము గల వాక్యము ద్వారా దేవుడు మనుష్యులను విమోచిస్తూ ఉన్నాడు (అపొ.కా 2:47).

**పరిశుద్ధాత్ముడు సంఘమును అభివృద్ధి చేయుట:** సంఘము పరిశుద్ధాత్మ యొక్క వ్యవస్థ. ఆత్మ యొక్క పరిచర్యకు సంఘము కేంద్రమైయున్నది. ఆదరణకర్తయైన పరిశుద్ధాత్ముని ప్రత్యక్షత మరియు వాక్యము వలన సంఘములో నూతన విశ్వాసుల చేరిక ఒకదాని తరువాత ఒకటి జరుగుటను గమనించాలి. క్రీస్తును గురించి లోకముకు తెలిపి పాపము, నీతి మరియు తీర్పు విషయములో మనుష్యులను ఒప్పింపజేస్తున్నాడు. యోహాను 16:8, 1 కొరింథీ 12:3, సంఘ క్షేమాభివృద్ధికై పరిశుద్ధాత్ముడు విశ్వాసులకు వరములనిస్తున్నాడు. సంఘ నాయకులతో పాటు నివసిస్తూ వారిని వాక్యానుసారమైన సేవకులుగా తయారుచేస్తాడు (అపొ.కా 6:3, 7:55, 11:24). సంఘమును శక్తివంతమైన దానిగా చేసి వివిధ సంస్కృతులకు, తెగలకు, దేశాలకు సువార్తను ప్రకటించుటకు పంపిస్తున్నాడు.

**విశ్వాసుల బోధ మరియు పరిచర్య:** సంఘ స్థాపనకు, అభివృద్ధికి దేవుడు విశ్వాసులను కూడా వాడుకోవడము ఆశ్చర్యము. అపోస్తులులను, ప్రవక్తలను, సౌవార్తికులను, కాపరులను మరియు ఉపదేశకులను దేవుడే ఏర్పరచాడు (ఎఫెసీ 4:10-14). దేవుడు తన ప్రజలతో కలసి లోకమును రక్షించే పనిని వేగవంతము చేసి మొదటి శతాబ్దము నుండి ఇప్పటి వరకు సంఘమును అభివృద్ధి చేస్తూనే ఉన్నాడు. అపొ.కా 1:15లో 120 మంది, 2:41లో 3000 మంది, 4:4లో 5000 మంది, 6:1,7లో అనేక మంది శిష్యులు, 16:5లో సంఘములు విశ్వాసమందు స్థిరపడి, లెక్కకు మించి విస్తరించినవి. అన్యులు, భిన్నమైన భాషలు మాట్లాడువారు, వివిధ సంస్కృతి గలవారు, వివిధ దేశాల వారు సంఘములో చేర్చబడ్డారు. వీరందరూ నూతన పరచబడిన దేవుని ప్రజలుగా, ఒకే కుటుంబముగా నిర్వచించబడ్డారు. మేడ గదిలో (అపొ.కా 1:13), ఇంటిలో (అపొ.కా 20:7) అనేక స్థలాలలో విశ్వాసులు దేవుని ఆరాధించేవారు. ప్రతిరోజు సంఘముగా చేరి సహవాసములో ఎదిగారు.

ఆయా సమయాలలో ఆయా రీతులలో, ఆయా పనులకు దేవుడు అనేకులను వాడుకొనుచున్నాడు. ఏ వ్యక్తికి ప్రాధాన్యత ఇవ్వబడలేదు, ఎవ్వరికి మహిమ ఆపాదించబడలేదు, దేవునికే మహిమ కలుగుతుంది. ఏదైనా మెప్పు కలిగినది అంటే అది సంఘము మొత్తానికి కలిగింది. ఒకవేళ వ్యక్తులకు ప్రాధాన్యత, మహిమ అర్పించబడుచూ ఉంటే దేవుడు ఆ పరిస్థితిని తన న్యాయబద్ధమైన తీర్పులతో సరిచేసాడు.

## సంఘ చరిత్ర

మొదటి శతాబ్దములో సంఘము ఎంతో వ్యాప్తిచెందింది. క్రీ.శ 305 వరకు సంఘము నీరో చక్రవర్తి క్రింద హింసింపబడింది, అనేక మంది హతసాక్ష్యులయ్యారు. క్రీ.శ 312లో కాన్‌స్టాన్‌టైన్ చక్రవర్తి ద్వారా రోమా సామ్రాజ్యములో క్రైస్తవ్యము విస్తృతమైంది. సౌవార్తికరణ అనే మంట చల్లారిపోయింది. 6 నుండి 10వ శతాబ్దము మధ్యలో ప్రపంచ విలువలు సంఘములోకి ప్రవేశించాయి. అవినీతి మరియు వాక్య విరుద్ధమైన నియమాలు అనేకములు సంఘమును బలహీనపరచాయి. 15వ శతాబ్దము వచ్చే సమయానికి, పోపుల నాయకత్వము మరియు పరిపాలనలో విశ్వాసము, మతము మరియు

రాజ్యము అన్ని కలిసిపోయాయి. అనేక తప్పుడు సిద్ధాంతాలు సంఘములో ప్రవేశించాయి. 15వ శతాబ్దములో సంఘము పునరుద్ధరింపబడినది. రోమా యొక్క అవినీతిని ఎదిరించి విశ్వాసము ద్వారా, కృప చేతనే రక్షణ అని, సంఘముకు క్రీస్తే సర్వాధికారి అని, ఏ ఇతర నియమాలు గాక దేవుని వాక్యమే సంపూర్ణ అధికారము గలదని మరియు దేవునికి మాత్రమే మహిమ కలగాలని మార్టిన్ లూథర్, జాన్ కాల్విన్ లాంటి సంఘ సంస్కర్తలు సంఘానికి నూతనత్వాన్ని అందించారు. 16 నుండి 18వ శతాబ్దము మధ్యలో సువార్తీకరణ పై సంఘము దృష్టి నిలిపినందున అనేక సంఘాలు కట్టబడ్డాయి. అప్పటినుండి ఇప్పటి వరకు సంఘము విస్తరిస్తూ మరొకవైపు సాంకేతికత, పరిజ్ఞానము వలన ప్రశ్నించబడుచు, తన ఉనికిని కోల్పోకుండా సజీవమైన మందిరముగా కట్టబడుచూ ఉన్నది.

"One of the several ways in which the church witnesses to Jesus Christ is simply by its existence" - Karl Barth

## సంఘము-దాని స్వభావము

**1.స్థానిక సంఘము:** యేసు క్రీస్తును ప్రభువుగా ఒప్పుకొని నూతన పరచబడిన సహవాసము. ఒక ప్రాంతానికి సంబంధించిన వారి సమూహము (గలతీ 1:2). దేవుని వాక్యానికి విధేయత చూపుతూ అర్హత కలిగిన నాయకత్వము క్రింద ఉంటూ, దేవుని ఆరాధించుటకు, వాక్యమును బోధించుటకు క్రమముగా సమావేశమవుతూ, వాక్యాను సారమైన పరిశుద్ధ సంస్కారములు అనగా బాప్తిస్మము మరియు ప్రభు భోజన సంస్కారమును ఆచరించువారు. ఆత్మచేత ఏకత్వము కలిగియుండి పరిశుద్ధత అను క్రమశిక్షణను కలిగి, దేవుని ప్రేషిత ఆజ్ఞను నెరవేర్చుటకు ప్రపంచమంతటా పంపబడే సమూహము. నాకు వ్యక్తిగతముగా సంబంధమున్న సంఘము.

**2.సార్వత్రిక సంఘము:** దేవునితో నేరుగా వ్యక్తిగతముగా యేసు క్రీస్తును బట్టి సంబంధము కలిగిన వారందరు, స్థానికము నుండి విశ్వమంత విస్తరించియున్న దేవుని ప్రజల యొక్క సమూహము. సమస్త దేశాలు, తెగలు మరియు ప్రజలలో ఉన్న నిజమైన విశ్వాసులనందరిని కలుపుకొని సార్వత్రిక సంఘము అంటారు. అన్ని కాలాలకు సంబంధించిన విశ్వాసులందరిని కలిపి సార్వత్రిక సంఘము అంటారు. భూమిపై జీవిస్తున్న విశ్వాసులు మరియు మరణము పొంది ఇప్పుడు పరదేశులో ఉన్న విశ్వాసులందరూ సార్వత్రిక సంఘ సభ్యులే. నిజమైన విశ్వాసులందరూ స్థానిక సంఘములో మరియు సార్వత్రిక సంఘములో రెండింటిలో సభ్యులుగా ఉన్నారు.

## బైబిల్‌లో సంఘమునకు ఇవ్వబడిన పోలికలు

**1.క్రీస్తు శరీరము:** రోమా 12:5, 1 కొరింథీ 12:27, కొలస్స 3:7 - క్రీస్తుతో సంఘముకు గొప్ప అన్యోన్య సంబంధము కలిగియున్నది. అందరము అవయవములై ఒకే క్రీస్తు శరీరముగా ఉన్నాము. ఈ శరీరమునకు క్రీస్తు శిరస్సు. ఒక అవయవము మరొక అవయముపై అతిశయించడానికి వీలులేదు. అందరము ఐక్యతగా యుండి క్రీస్తుకు మరియు ఒకరికొకరము లోబడియుండాలి.

**2.పెండ్లి కుమార్తె:** దేవుని యొక్క ప్రేమతో క్రీస్తు సంఘమును ప్రేమిస్తున్నాడు. క్రీస్తే తన స్వరక్తమిచ్చి సంఘానికి అర్హతను కలిగించాడు (ఎఫెసీ 5:2). యోహాను కూడా అంతిమముగా జరిగే వివాహమును గూర్చి సూచన ప్రాయముగా వ్రాసాడు (ప్రకటన 19:7, 21:2). సంఘము వధువుగా పెండ్లికుమారుని కొరకు సిద్ధపడాలి. సంఘము తన సొంత ఇష్టాలను నెరవేర్చుకొనుటకు గాక దేవుని ఇష్టాలను నెరవేర్చుటకు ఇష్టపడాలి.

**3.దేవుని రాజ్యము:** సంఘములో ఉన్నవారంతా దేవుని రాజ్యపు వారసత్వము కలిగినవారు (కొలొస్స 1:13). క్రీస్తుకు వాక్యము ద్వారా విధేయత చూపుచూ దేవుని యొక్క పరిపాలనను చూపించే ఒక సాధనముగా సంఘము యున్నది.

**4.దేవుని కుటుంబము:** దేవుని ద్వారా సంఘము దత్తత చేసికొనబడి, దేవుని ఆత్మ మన హృదయములలోకి పంపబడినందున సంఘము దేవున్ని తండ్రి అని పిలువగలుగుచున్నది (రోమా 8:14-17) గనుక సంఘము దేవుని కుటుంబమైంది (ఎఫెసీ 2:19, 1 తిమోతి 3:15). మన పరలోకపు తండ్రి మన అవసరాలను తీర్చును గనుక సంఘము ఆయనపై ఆధారపడుతుంది (మత్తయి 6:25-34). ఒకే కుటుంబ సభ్యులముగా పరస్పర అంగీకారము, మర్యాద కలిగి సంఘము దేవుని కుటుంబ ఉనికిని లోకముకు తెలియజేస్తుంది.

**5.దేవుని మంద:** నాయకులు, కాపరులు దేవుని మందను నడిపించడములో, సంరక్షించడములో వైఫల్యము చెందారు గనుక క్రీస్తే ఇప్పుడు తన ప్రజలకు కాపరిగా ఉండి, నడిపిస్తున్నాడు, సంరక్షిస్తున్నాడు మరియు పోషిస్తున్నాడు (యోహాను 10:2-15).

**6.దేవుని ద్రాక్షావనము:** ఆయన నిజమైన ద్రాక్షావల్లిగా ఉండి సంఘమును తనతో అంటుకట్టుకొని అది జీవముగాను, ఉనికి కలిగినది గాను, పరిశుద్ధమైనది గాను మరియు లోకములో ఫలించేది గాను ఉండునట్లు తయారు చేస్తున్నాడు (యోహాను 15:1-8).

## సంఘము యొక్క బాధ్యతలు

1. సౌవార్తీకరణ: మత్తయి 28:19
2. సంఘ క్షేమాభివృద్ధి: సంఘ సభ్యులందరి అభివృద్ధికై సంఘము ప్రయాసపడాలి (ఎఫెసీ 4:12,16)
3. ఆరాధన: సాముహిక ఆరాధన (హెబ్రీ 10:25, 1 కొరింథీ 16:2)
4. సమాజ సేవ: సంఘములో ఉన్నవారి యెడల, సంఘముకు బయట ఉన్నవారి యెడల క్రీస్తు ప్రేమను, దయను చూపించే క్రియలు.

## సంఘ సంస్కారములు

ఆత్మీయ వాస్తవాలను బాహ్యముగా తెలిపే సూచనలు. ప్రకటించడములో సువార్త వినిపిస్తుంది. సంస్కారములలో సువార్త కనిపిస్తుంది. సంఘము సౌవార్తీకరణను,

పశ్చాత్తాపమును మరియు తన ముఖ్యమైన పనిని కేంద్రముగా కలిగియుండాలని ఈ సంస్కారములు గుర్తుతెస్తూ ఉంటాయి. అవి ముఖ్యముగా బాప్తిస్మము మరియు ప్రభురాత్రి భోజనము. రక్షణ పొంది అంతరంగ మార్పు కలిగిన విశ్వాసులు బాప్తిస్మము తీసుకొంటారు. ఇది ప్రభువు ఇచ్చిన ఆజ్ఞ (మత్తయి 28:19, అపో.కా 2:38). బాప్తిస్మము పొందినవారు క్రీస్తుతోను, స్థానిక సంఘముతోను మరియు సార్వత్రిక సంఘముతోను సంబంధమును కలిగియున్నారని అర్థము. ప్రభురాత్రి భోజనము ముఖ్యముగా నాలుగు అర్థాలను కలిగియున్నది. మనకు బదులుగా క్రీస్తు యొక్క మరణము, మనము క్రీస్తు వలే పాపము విషయములో చనిపోవుట, ఆయన మరణమును జ్ఞాపకము చేసికొని ఆయనను స్తుతించుట మరియు ఆయనను గూర్చి ప్రకటించుట.

### పారా చర్చిలు

పారా అనగా తోడు అని అర్థము, బదులుగా అని అర్థము కాదు. స్థానిక సంఘము తన బాధ్యతలను నేరవేర్చుటలో తోడుగా పనిచేయు సమూహములు లేదా సంస్థలు. సంఘము చేయలేని కొన్ని ప్రత్యేకమైన దేవుని సంకల్పాలను సంఘము వెలుపట నెరవేర్చుటకు దేవుడు ఏర్పరచినవి. ఉదా: UESI, Child Evangelism Fellowship, Langham Partnership International, World Vision International. Youth With A Mission.

### తప్పుడు అభిప్రాయాలు / బోధలు

**1.సమస్య:** సంఘము ద్వారానే దేవుని కృపను లోకము పొందగలదు, సంఘముతో అంటు కట్టబడియుండి, సంఘమిచ్చే సంస్కారముల (సాక్రిమెంట్స్) లో పాలు పొందితేనే లోకము పరివర్తన చెందగలదు.

**జవాబు:** సువార్త ప్రకటనను సంఘము ఒక బాధ్యతగా కలిగియున్నప్పటికీ, లోకులు యేసు నందు విశ్వాసముంచి, దేవుని కృప ద్వారా నీతిమంతులుగా తీర్చబడతారు. పరివర్తన చెందుతారు. సంఘము వ్యక్తులకు సువార్త ప్రకటించగలదు గాని ఏ ఒక్కరిని రక్షించలేదు.

**2.సమస్య:** సంఘము గూర్చి సిద్ధాంతపరమైన వ్యాఖ్యలు బైబిలులో తక్కువ ఉన్నవి. గనుక, ఆయా కాలములను బట్టి, సంస్కృతిని బట్టి, దాని విలువలు మరియు క్రమశిక్షణ మార్పు చెందుతూ ఉంటాయి.

**జవాబు:** సంఘము దాని స్వరూపము, ఉనికి మరియు బాధ్యతల గూర్చి ఎంతో సవివరముగా దేవుని వాక్యములో ప్రస్తావించబడినది గనుక పరిస్థితులకు అనుగుణముగా సంఘము మారవద్దు.

### ముగింపు

సంఘములో ఉండాలనే ప్రాధాన్యతను తెలిసియుండి, ఏ సంఘములోనూ సభ్యునిగా ఉండక పోవడం తప్పు. దేవుడు తన ఉద్దేశ్యాలను, పరిశుద్ధాత్ముడు తన పనిని సంఘమును కేంద్రముగా కలిగి నేరవేర్చుచున్నారు గనుక సంఘముతో కలిసి దేవుని పనిలో కొనసాగాలి మరియు ఆరాధించాలి.

– సహో.రవి కుమార్, స్టాఫ్, ఆర్మూర్

PUZZLE



## జూన్'20 పజిల్ - రూతు గ్రంథం

| | | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|
| 1 | * | 2 | 3 | | * | 4 | * | 5 | | 6 |
| | * | * | | * | * | | * | * | * | |
| | * | * | 7 | | * | | * | 8 | | |
| 9 | | 10 | | * | * | | * | | * | * |
| | * | | * | 11 | | | | | * | * |
| * | 12 | | | * | * | | * | * | * | 13 |
| 14 | * | | * | 15 | * | | * | * | * | |
| * | 16 | | | | | | * | 17 | | |

**అడ్డం**

3.రూతు ఏమి ఏరుకొనుచుండెను

5.బేత్లెహేముకు మారుపేరు

7.చేదు (కుడి వైపు నుండి వ్రాయుము)

8.పెద్దల ఆశీర్వచనంలో స్త్రీల సంఖ్య

9.రూతు ఎటువంటిదని జనులు ఎరుగుదురు

11.వారు ఏ సమయంలో బేత్లెహేము చేరారు

12.ఈ గ్రంథంలోని అధ్యాయాలు

16.ఎవరి ఏలుబడిలో ఈ పుస్తక సందర్భం ఉంది

17.ఏమి పోగొట్టుకొందునోనని ఎలిమెలెకు బంధువు అనుకొనెను

**నిలువు**

1.ఈ పుస్తకములోని ముఖ్యమైన స్త్రీ పాత్రలు

2.యెహోవా నయోమిని ఏవిధంగా బెత్లెహేముకు తీసుకువచ్చాడు

4.రూతుకు బోయజు దుప్పటిలో ఏమి ఇచ్చెను

6.పెరెసుకు తల్లి

8.దావీదుకు బోయెజు ఏమవుతాడు

10.ఇశ్రాయేలు వంశమును వృద్ధి చేసినవారు

13.ధాన్యం తూర్పారబట్టించు ప్రదేశం

14.ఎలీమెలెకుకు ఎందరు కుమారులు (హిందీలో)

15.ఎంతమంది ఊరు పెద్దలను బోయజు పిలిచెను (క్రింద నుండి వ్రాయుము)

– సహో.రఘుపతి, స్టాఫ్ కో–ఆర్డినేటర్, ఆదిలాబాద్



ప్రత్యేకం


# ఇదేం (అ)న్యాయం!!

కొద్ది రోజుల క్రితం నా స్నేహితుడు ఫోను చేసి ఎక్కెక్కి ఏడుస్తున్నాడు. చాలా గంభీరమైన వ్యక్తి అలా చిన్న పిల్లాడిలా ఏడ్వడం నాకు చాలా బాధ కలిగించింది. ఏమైంది సతీష్ అని నెమ్మదిగా అడిగేసరికి మరింత గట్టిగా ఏడుస్తున్నాడు. కాస్త ఆగి ఏమైంది అని మరల అడిగాను. కొంచెం ఊపిరి పీల్చుకొని "దేవుడు నాకు అన్యాయం చేసాడు" అని నాపై అరుస్తూ ఏడుస్తున్నాడు. సరే! ఇంతకీ ఏమైందిరా అని కొంచెం గట్టిగా అడిగితే, ఒక త్రాగుబోతు రాంగ్ రూట్లో వచ్చి రోడ్డుపై స్కూటర్ మీద ఒక ప్రక్కగా వెళ్తున్న మా అన్న రమేష్‌ని ఏక్సిడెంట్ చేసాడు, వారం రోజులు ఆసుపత్రిలో ఉంచి 10 లక్షలు అప్పు తెచ్చి ఖర్చు చేసినా బ్రతుకలేదు అంటూ వాపోయాడు. గత సంవత్సరమే రమేష్‌కి పెళ్ళి అయింది, సతీష్ వదిన ఎనిమిది నెలల గర్భవతి. ఎంతో మంది దుష్టులు హాయిగా ఉండగా చీమకు కూడా అన్యాయం చేయని మా అన్నకు దేవుడు ఇంత అన్యాయం ఎందుకు చేసాడు అనేది వాడి ఆవేదన. కానీ ఆ సమయంలో వాడికి ఏం సమాధానం చెప్పాలో నాకు అర్థం కాలేదు. ప్రస్తుతం కరోనా విజృంభిస్తున్న ఈ రోజుల్లో లక్షల మంది మరణాలు, కోట్ల మంది పడుతున్న అవస్థలు చూస్తూ ఉంటే చాలా మంది నాస్తిక ఆస్తిక వాదులు సహితం దేవుని న్యాయాన్ని మా సతీష్‌లానే ప్రశ్నిస్తున్నారు. ఎంత విశ్వాసులైన జీవితంలో కొన్ని క్లిష్టమైన పరిస్థితుల గుండా వెళ్తున్నప్పుడు దేవుని న్యాయ తీర్పులు జీర్ణించుకోలేము.

దేవుని న్యాయం అర్థం కావాలంటే దేవుని పరిశుద్ధత ఎంత గంభీరమైనదో, పాపం దేవుని దృష్టికి ఎంత ఘోరమైనదో అర్థం కావాలి. అప్పుడు మన యెడల ఆయన కృప ఎంత ఉన్నతమైనదో అర్థమవుతుంది. లేవీ 10:1-4 వచనాలలో అహరోను కుమారులైన నాదాబు అబీహులు యెహోవా సన్నిధిని వేరొక అగ్ని తెచ్చినందు వలన యెహోవా సన్నిధి నుండి అగ్ని బయలుదేరి వారిని దహించివేసెను అనే సంఘటన చదివినప్పుడు భయం కలుగుతుంది. నాదాబు అబీహులు దేవుని సేవకై తమ జీవితాలను సమర్పించుకొన్నవారు. ఎల్లప్పుడూ దేవుని పరిచర్యలో నిమగ్నమైయున్న వారు. వారేమి మందిరంలో వ్యభిచారం చెయ్యలేదు, బలిపీఠంపై నరబలి ఇవ్వలేదు. పైగా వారి తండ్రి అహరోను కుటుంబం మొత్తం, ఆ మాటకొస్తే తన వంశమంతా దేవుని సేవ కొరకు ప్రతిష్ఠించు కొన్నవారు. కనీసం హెచ్చరిక గాని, విచారణ గాని చేయకుండా, వారు ఇంతవరకు చేసిన పరిచర్యను కూడా పరిగణలోనికి తీసుకోకుండా కేవలం వేరే అగ్ని తీసుకొచ్చారు అనే చిన్న కారణంతో అంత కఠినంగా దేవుడు శిక్షించడం అన్యాయంగా అనిపించవచ్చునేమో!! ఈ సంఘటనను జీర్ణించుకోలేని ఒకాయన అది ఒక అగ్ని ప్రమాదంగా వ్యాఖ్యానించాడు. కాని యెహోవా సన్నిధి నుండి అగ్ని బయలుదేరి వారిని దహించి వేసింది అనే విషయాన్ని బైబిలు చాలా తేటగా చెబుతుంది. నిర్గ 30:9,10 వచనాల ప్రకారం వారు దేవుని సన్నిధిలో అన్య ధూపం అర్పించకూడదని, ఆ అగ్ని యెహోవాకు అతిపరిశుద్ధమైనదనే విషయం వారికి ముందుగానే ఆజ్ఞాపించడమైంది. అయితే వారు దేవుని పరిశుద్ధతను తక్కువ అంచనా వేశారు.

ఆయన ఆజ్ఞలను నిర్లక్ష్యం చేశారు. దేవుని పరిశుద్ధ సన్నిధిలో చేసే సేవపట్ల చాలా అశ్రద్ధగా వ్యవహరించారు. అందుకే రొమ్ము కొట్టుకొని దేవున్ని ప్రశ్నించాల్సిన అహరోను ఆయన పరిశుద్ధత గూర్చి దేవుడు వెూషేకిచ్చిన సమాధానంతో మౌనంగా ఉండిపోయాడు.

1 దిన 13:7-11 వచనాలలో దావీదు రాజైన తరువాత ఫిలిష్తీయులు తీసుకుపోయిన దేవుని మందసమును కిర్యత్యారీము నుండి తిరిగి తెచ్చుటకు పూనుకున్నాడు. ఒక కొత్త ఎడ్ల బండి పై దేవుని మందసమును ఎక్కించి తీసుకుని వస్తుండగా ఎడ్లు కాలు జారి నందున మందసం పట్టుకొన వలెనని దగ్గరలో ఉన్న ఉజ్జా చెయ్యి చాపగ యెహోవా కోపము అతని మీద రగులు కొనెను గనుక ఆయన అతని మొత్తగా అతడు అక్కడకక్కడే చనిపోయెను అనే సంఘటన లో దేవుని తీర్పు చాలా



అన్యాయంగా కనిపిస్తుంది. ఆ సమయంలో దావీదు, ఇశ్రాయేలీయులు పాటలు పాడుతూ, నాట్యంచేస్తూ, అన్ని రకాల వాయిద్యాలు వాయిస్తూ సంబర వాతావరణంలో ఉన్నారు. ఉజ్జా ఆకస్మిక మరణంతో ఒక్కసారిగా భయంకర వాతావరణం నెలకొంది. దేవుని హృదయానుసారుడైన దావీదు సహితం జరిగిన సంఘటన బట్టి దేవునిపై కోపపడ్డాడు. ఉజ్జా చాలా మంచి ఉద్దేశంతోనే ఆ పని చేశాడు. వాస్తవానికి ఆయన చేసిన దానికి అతనిని మెచ్చుకోవాలి కదా! మేలు చేయబోతే కీడు ఎదురైనట్లు పడిపోతున్న మందసాన్ని పట్టుకోబోతే మరణశిక్షయా!! ఇదేం న్యాయం అనిపించవచ్చు.

దేవుని దీర్ఘశాంతం, ప్రేమ ఏమయ్యాయి అనే ప్రశ్న రావచ్చు. మందసము దేవుని సన్నిధికి ప్రతీక. అది చాలా కచ్చితమైన కొలతలతో నిర్మించబడినది. దానితో ఎలా వ్యవహరించాలో కచ్చితంగా ఆజ్ఞాపించబడింది. ఆ మందసము ఉండే ప్రదేశం అతిపరిశుద్ధమైనది. కేవలం ప్రధాన యాజకునికి మాత్రమే ఆ ప్రదేశానికి అనుమతి. ఒకవేళ ఆ మందసాన్ని వేరే ప్రదేశానికి తీసుకొని వెళ్లాల్సి వస్తే ప్రధాన యాజకుడు ఆ మందసాన్ని దానికి సంబంధించిన అతిపరిశుద్ధ స్థల సామాగ్రిని కప్పి ఉంచిన

తరువాతనే ఆ మందసానికి ఇరువైపులా ఉంచబడిన ఉంగరాల గుండా దూర్చబడిన మోత కర్రల సాయంతో లేవి వంశములోనే ఒక తెగకు చెందిన కహాతీయులు దానిని మోసుకెళ్ళాలి. సంఖ్యా 4:15-20 ప్రకారం మోసే వాళ్ళు చావకుండునట్లు ఆ మందసాన్ని తాకడానికి కాదు కదా కనీసం చూడడానికి కూడా తెగించకూడదు. ఉజ్జా కహాతీయుడైన కాకపోయినా అతనికి ఈ విషయం తెలిసినా తెలియకపోయినా దేవుని ధర్మశాస్త్రం అతనిని దోషిగానే చేస్తుంది కనుకనే దేవుని కోపం అతనిపై రగులుకొంది. అయినా సరే! ఈ సందర్భంలో దేవుని తీర్పుని జీర్ణించుకోడం కష్టమే.

అలాగే దేవుని స్నేహితుడైన అబ్రాహాము సహితం సొదొమ గొమొఱ్ఱాల విషయంలో దేవుడేదో కోపంలో కొందరు చేసిన తప్పుకు అమాయకులైన మిగతా వారిని సహితం అన్యాయంగా శిక్షిస్తున్నాడేమోనని భావించి ఆయన్ని ప్రశ్నిస్తూ ఆయనతోనే వాదించాడు. అయితే ఒక్క నిర్దోషి కూడా ఆయన చేత శిక్షించబడలేదు. దేవుని న్యాయం అత్యున్నతమైనది. ఆయన తన స్వభావానికి విరుద్ధంగా ఏది చేయలేడు.

స్కూల్లో స్నేహితుణ్ణి కొడితే తిరిగి కొడతాడు, అదే ప్రిన్సిపాల్‌ని కొడితే టీసీ ఇచ్చి పంపిస్తాడు. సీఎంని కొడితే జైలులో పెడతారు. అదే ప్రధానిని కొడితే యావజ్జీవ కారాగార శిక్ష వేయొచ్చు లేదా అనుమానంతో చంపేయొచ్చు. మనం చేసే పాపం ఎవనికి వ్యతిరేకంగా చేసున్నామో అనే దానిపై మనకు విధించే శిక్ష ఆధారపడి వుంటుంది. అదే సర్వ సృష్టికి అధిపతియైన దేవునికి వ్యతిరేకంగా పాపం చేస్తే ఏం చెయ్యాలి?

పాపం చేయువాడెవడో వాడే మరణము నొందును అని యెహె 18:4 తెలియజేస్తుంది. అయితే వాక్య నిర్వచనం ప్రకారం పాపం క్రియల్లో చేయాల్సిన అవసరం లేదు ఆలోచనలలో చేస్తే చాలు. అలాగైతే భూమి మీద పాపం చేయని వారెవరూ లేరు. కావున భూమి మీద ఉండే ప్రతి ఒక్కరూ సహజంగానే దేవుని ఉగ్రతకు గురై చావునకు లోనైనవారే. అయితే ఎప్పుడు చావాలి పాపం చేసిన కొన్ని సంవత్సరాల తరువాతా?

దేవుడు ఆదాముతో నీవు ఆ పండు తిను దినమున చచ్చెదవు అని అన్నాడు. కాని అతడు చావలేదు. దానికి చాలా మంది పండితులు ఆదాము ఆత్మీయంగా చనిపోయాడు అని చెబుతారు. కానీ R.C.Sproul వివరిస్తూ, దేవుడు చెప్పిన విధంగా ఆదాము అదే దినమున భౌతికంగా చనిపోలేదు కాబట్టి దేవుడు చెప్పినది ఆత్మీయ మరణం గూర్చియే అనడం సరికాదు. ఆదాము ఆత్మీయంగా చనిపోయింది ఒక విధంగా నిజమే కావచ్చు, కానీ దేవుడు చెప్పింది భౌతిక మరణం గూర్చియే. అయితే ఆదాము తొమ్మిది వందల ముప్పై యేళ్లు బ్రతికాడు అంటే దేవుడు ఆదాము యెడల చూపిన కృప అంటాడు. దేవుడు తన కృపను చూపించుటకు ఆయన న్యాయాన్ని ఆలస్యం చేశాడు అని అంటాడు. ఒకవేళ అదే సరైన వివరణ అయితే మనము పాపం చేసిన వెంటనే అహరోను కుమారుల వలె, ఉజ్జా వలె తక్షణమే మరణించాలి. అలాంటప్పుడు మా సతీష్ అడగాల్సిన ప్రశ్న మా అన్న ఎందుకు చనిపోయాడు అని కాదు నేనింకా ఎందుకు బ్రతికి ఉన్నానని!!! దానికి సమాధానం దేవుడు మనపై ఇంకా ఎనలేని కృపను చూపుతున్నాడు, తన దీర్ఘశాంతమును మన యెడల కనపరుస్తున్నాడు అనేది అర్థమవుతుంది.

లూకా 13:1-5 వచనాలలో పిలాతు కొంతమంది గలిలయులను చంపించాడు, కొంతమంది ప్రమాదవశాత్తు గోపురం కూలి చనిపోయారు. ఆ విషయం గూర్చి కొందరు, మేము పై సంఘటనలలో చనిపోయిన వారికంటే చాలా మంచివారం గనుక బ్రతికి ఉన్నాం, చనిపోయిన వాళ్ళు ఘోర పాపులు గనుక దేవుని శిక్ష వారిపై అలా వచ్చింది అన్నట్లుగా ప్రభువును ప్రశ్నిస్తే, అందుకాయన మారుమనస్సు పొందని యెడల మీరు కూడా ఒక రోజు అలానే నశిస్తారు అని బదులిచ్చాడు. అనగా మీరు మంచివారు, చనిపోయినవారు చెడ్డవారు అని మీరు తలంచవద్దు. దేవుడు మీ యెడల కృప చూపించడం వలన ఇంకా బ్రతికియున్నారు అనే విషయం ఆయన సమాధానంలో రూఢీ పరుస్తున్నాడు.

ఒకవేళ కృప నిర్వచనమే అర్హత లేనివారికి ఉచితంగా ఇచ్చేది అయితే ఫలానా వారి యెడల కృప ఎందుకు చూపించలేదని ఆయనను నిలదీయగలమా? ఆయన ఇష్టం. అందుకే నేనెవనిని కనికరింపగోరుదునో వానిని కనికరించెదను, ఎవనిని శిక్షింపగోరుదునో వానిని శిక్షించెదను అని ఆయన చెప్పడం పక్షపాతం కాదు, అలా చెప్పుటకు ఆయన అధికారం కలిగినవాడు. కావున దేవునిచే శిక్షింపబడుచున్నాను అని భావించే వారెవరూ దేవుని తీర్పులను ప్రశ్నించే వీలు లేదు. కేవలం మన ప్రభువైన యేసు క్రీస్తు ఒక్కడే ఆ విధంగా ప్రశ్నించడానికి అర్హుడు. ఎందుకంటే ఆయన మాత్రమే ఏ పాపం చేయకుండా దేవుని చేత శిక్షింపబడ్డాడు. ఆయన ద్వారా ఆ కృపను మనం పొందుటకు తనంతట తాను ఆ శిక్ష పొందుటకు అప్పగించుకొనెను. ఆ దేవుని కృప పొందుకోవడం మనకు అలవాటై పోవడం వలన అలుసై పోయిందేమో! లక్షల సార్లు క్షమించి ఒక్కసారిగా శిక్షించే సరికి పాపులు అమాయకులుగా దేవుడు మనకు అన్యాయస్తుడిగా మారిపోయాడు. ఆయన పరిశుద్ధత గూర్చిన అవగాహన మరియు ప్రతి క్షణం ఆయన కృప చేతనే బ్రతుకుతున్నాను అనే స్పృహ నేనేమైయున్నానో అది దేవుని కృపవలనే అయియున్నాను అనేట్లు చేస్తుంది.

అయితే ఆ కృపను పాపానికి ఆసరా చేసుకొని వాడుకొంటామా లేక పౌలు చెప్పినట్లు నాకు అనుగ్రహించిన కృప నిష్ఫలం కాలేదు అని చెప్పగలిగేట్లు ప్రయత్నిస్తామో మనమే నిర్ణయించుకోవాలి. అలాగే మన యెడల చూపుతున్న కృపను వ్యర్థం చేసుకుంటే గొడ్డలి చెట్టు వేరున ఉంచబడితున్నది, ప్రతి సంవత్సరం మనం ఫలిస్తామేమోనని దేవుడు వేచి చూస్తున్నాడు అనే విషయం మర్చిపోకూడదు.

**- Bro.T.Nanibabu,**
Hyderabad


**Bibliography:**
**The Holiness of God by R C Sproul**

# TREASURER'S REPORT

## కోశాధికారి కలం నుండి.....

**"... అనగా తన జీవనమంతయు వేసెనని చెప్పెను" (మార్కు 12:44)**

ప్రియమైన **యు.ఇ.యస్.ఐ-టి.యస్** సభ్యులకు, ప్రభు క్రీస్తు నామములో శుభములు.

కోవిడ్-19 అన్ లాక్‌డౌన్ 1.0 మొదలయ్యాక అందరమూ ఎవరి పనులలో వాళ్ళం బిజీగా ఉన్నాము, అదే సమయములో కరోనా వైరస్ కూడా చాల వేగముగా మన దేశములో పెరిగిపోతున్నా, గొప్ప దేవుడు మనందరినీ తన రెక్కల క్రింద కాపాడుతున్న విధానమును బట్టి ఆయనను ఎంతగానో స్తుతిస్తున్నాను (కీర్తన 91:4).

ఈ మధ్యకాలములో మైసూర్‌లో జరిగిన ఒక సంఘటన నన్ను ఎంతగానో ఆలోచింపజేసింది. ఒక వృద్ధురాలు తనకు ప్రభుత్వం ఇచ్చిన రూ.600/- పెన్షన్ నుండి రూ.500/- కోవిడ్-19 సహాయర్థము ఇచ్చేసింది, వెంటనే బైబిల్‌లో ఉన్న ఇద్దరు వృద్ధురాళ్లు నాకు గుర్తుకు వచ్చారు. ఏలీయాకు తనవద్దవున్న చివరి రొట్టెముక్కను పెట్టిన వృద్ధురాలు (1 రాజులు 17:7-24), అదేవిధముగా యేసు క్రీస్తు ప్రభువు వారు ఆలయములో ఉన్నప్పుడు, కానుకల పెట్టెలో తన వద్ద ఉన్న చివరి రెండు నాణేలు వేసిన వృద్ధురాలు (మార్కు 12:41-44). ఈ రెండు సంఘటనలలో మనము గుర్తు పెట్టుకోవాల్సింది దేవుడు మనము ఇచ్చే ధనాన్ని కాదు గాని ఆయా సమయాల్లో మన స్థితిగతులను, ఇచ్చే హృదయాన్ని తప్పకుండ చూస్తాడు అని. ఒక శతాబ్ద కాలములో ఎప్పుడు కనివిని ఎరుగని పరిస్థితులలో ఉన్న మనము ఏవిధముగా స్పందిస్తున్నాము అనేది తప్పకుండా గమనిద్దాము. ఆ ఇద్దరి వృద్ధరాళ్ళులాగా శక్తికి మించి ఇవ్వడానికి ప్రయత్నిద్దాము. గందరగోళములో ఉన్న ఈ ఆర్థిక పరిస్థితులలో మనము బహు జాగ్రత్తగా దేవుడు మనకిచ్చిన దాన్ని ఉపయోగిద్దాము. మన పితరుల లాగా మనకు ఇవ్వబడిన దానిలో మనము ఎంత వాడుకోవాలి అనే సూత్రాన్ని పుణికి పుచ్చుకుందాము.

**స్తుతించండి**

1. స్టాఫ్‌కు సకాలములో 100% జీతాలు ఇవ్వగలిగిన దాన్ని బట్టి
2. కోవిడ్-19 కు మన సభ్యులెవరూ గురికాకుండా దేవుడు కాపాడుతున్న దాన్ని బట్టి

**ప్రార్థించండి**

1. ప్రతి నెల బడ్జెట్ రూ. 7.7 లక్షల కొరకు తగిన విధముగా అన్ని ఇ.యు, ఇ.జి.యఫ్‌లు స్పందించులాగున
2. కోవిడ్-19 వైరస్ తొందరగా కట్టడి చేయబడులాగున
3. ఈ మాసములో ఉన్న స్టేట్ కౌన్సిల్‌కు అన్ని రిపోర్ట్స్ రెడీ అవ్వులాగున
4. స్టడీ సెంటర్ రెండవ మరియు మూడవ దశ నిర్మాణ పనులు తగిన సమయములో మొదలు పెట్టులాగున

**ప్రశ్న:** లోకల్ అకౌంట్‌ని ఆడిటింగ్ ఎవరెవరు చేయాలి?

**జవాబు:** EGF అకౌంట్‌ని ప్రెసిడెంట్, సెక్రటరీ మరియు కోశాధికారి, EU అకౌంట్‌ని ప్రెసిడెంట్, కోశాధికారి మరియు సీనియర్ అడ్వైజర్ చేయడం మంచిది. దేవుని పరిచర్యకు ఇవ్వబడిన ప్రతి పైసాకి లెక్క ఉండాలి.

**ఇట్లు**

**క్రీస్తులో మీ సహోదరుడు**

(signature)

**డి.అనీల్ కుమార్**

| UESI - TS MONTHLY REQUIREMENT - Rs. 7.7 Lacs. | | | |
|---|---|---|---|
| May-20 | | | |
| **RECEIPTS** | **Rs.** | **PAYMENTS** | **Rs.** |
| General Contribution | 5,02,756 | Field Staff Salaries | 4,46,953 |
| Staff Support | 56,500 | Office Staff Salaries | 52,646 |
| UESI | 1,65,750 | Office Rent | 13,000 |
| SWF | 16,701 | Repairs & Maintenance | 3,358 |
| | | UESI | 1,90,750 |
| | | Bihar State Support | 32,000 |
| | | NEGF | 3,000 |
| **Total** | **7,41,707** | **Total** | **7,41,707** |

# స్వపరీక్ష!

దేవుడిచ్చిన దర్శనంతో
మన పితరుల మార్గదర్శకం
వారి గృహ నిర్వాహకత్వం
నేటికీ చిరస్మరణీయం

వారు, దేవుని వెలుగును పొంది
అనేకులను వెలిగించారు
క్రీస్తు శిష్యులుగా తర్ఫీదై
అనేకులకు తర్ఫీదునిచ్చారు
ఆత్మీయ నాయకులుగా ఎదిగి
అనేకులను లేవనెత్తారు
సదా వారి గురి దైవదర్శనమే
నేటి ప్రతిఫలమే దానికి నిదర్శనం

దేవా, మమ్మల్ని మన్నించండి
మీ వెలుగును పొందుకున్నాం గాని
ఇతరులను వెలిగించలేకున్నాం
మంచి శిక్షణలో తర్ఫీదు పొందాం గాని
ఇతరులను తర్ఫీదు చేయలేకున్నాం
కాగడాను వేడితోనే అందుకున్నాం గాని
నేటి తరాలకు అందించలేకున్నాం

అవును ప్రభువా
మారిపోతున్న మొదటి ప్రేమ
మారని దేవునిని మహిమపరచలేదు
ఆవిరవుతున్న ఆత్మల భారం
దర్శనాన్ని తీరం దాటించలేదు
ఆరిపోతున్న ఆత్మీయ నాయకత్వం
నవతర నాయకులను వెలిగించలేదు

దేవా, మా పితరుల వలె
విద్యార్థులలో వాడియైన వేడిని నింపే
వేడిని మాలో దయచేయుము
వారి దివిటీలలో వెలుగులు నింపే
వెలుగింపు మాకు కలుగనిమ్ము
మీ వెలుగును ప్రజ్వలింపజేసేలా
మీ జ్వాలతో మమ్మును రగుల్చుము

– సహో. యస్. ఈశ్వర్
మెహదీపట్నం జోన్



Edited Printed and Published by Mr. Sudhir Kumar Gaddam for UESI-TS Publication Trust, Flat No.107,
Archana Enclave, Near Mahindra Hills Cross Road, East Marredpally, Secunderabad-500026 and
Printed at Marvellous Printers, Nallakunta, Hyderabad.